ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
5
ఆదివారం 21 జూలై 2024



పెనుమూడి వద్ద కృష్ణానది ప్రవాహాన్ని పరిశీలిస్తున్న బాపట్ల ఎస్పీ తుషార్‌డూడి

మీ-సేవలు.. లేవు

- కేంద్రాల్లో నిలిచిన ప్రభుత్వ సేవలు
- 15 రోజులుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు
- వివిధ సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల ఇక్కట్లు
- ఎన్‌వోసీలపై జాప్యం చేస్తున్న సర్వీసు ప్రొవైడర్లు

గుంటూరు, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మీ-సేవ కేంద్రాల్లో ప్రభుత్వ సేవలు నిలిచి పోవడంతో ప్రజలు గత కొద్ది రోజుల నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యామ్నాయంగా గ్రామ/వార్డు సచివాలయాల్లో ఆశించిన మేరకు సేవలు అందకపోతుండ టంతో వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం ముఖ్యంగా విద్యార్థులు ఇక్కట్లకు గురౌతున్నారు. ఇంజనీరింగ్ అడ్మిషన్ల కౌన్సెలింగ్‌లో వివిధ సర్టిఫికెట్లను అప్‌లోడింగ్ చేయాల్సి ఉండటంతో ఆందోళన చెందుతున్నారు. సచివాలయాల్లో దరఖాస్తు చేసుకొంటే అక్కడి నుంచి వీఆర్‌వో, ఆర్‌ఐ, తహసీల్దార్, ఆర్‌డీవో లాగిన్‌ల వరకు వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నది. దీంతో పుణ్యకాలం పూర్తి అవుతున్నది. విద్యుత్ బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితి ఉండటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 230 వరకు మీ-సేవ కేంద్రాలున్నాయి. వీటికి ఏపీఆన్‌లైన్, రామ్ ఇన్ఫో, సీఎంఎస్‌లు సర్వీసు ప్రొవైడర్లుగా ఉన్నారు. అయితే ఈ మూడు సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి బకాయిలు పడినట్లు తెలిసింది. దీంతో రెండు వారాల క్రితం ప్రభుత్వం మీ-సేవా కేంద్రాలకు సర్వీసులను నిలిపేసింది. ఆయా సంస్థలు జిల్లా కలెక్టర్ల వద్దకు వెళ్లి ప్రభుత్వానికి బకాయిలు ఏమి లేనట్లుగా ఎన్‌వోసీలు తెచ్చుకొంటేనే సర్వీసులు పునరుద్ధరిస్తామని చెప్పింది. అయితే ఆయా సంస్థలు ఎన్‌వోసీలు తెచ్చుకోవడంలో తీవ్ర జాప్యం చేస్తున్నాయి. ఈ కారణంగా మీ-సేవా కేంద్రాల్లో సేవలు నిలిచాయి. ఒక్కో కేంద్రంలో సగటున రోజుకు 300 నుంచి 400 వరకు సర్వీసులను ప్రజలు వినియోగించుకొంటుంటారు. విద్యుత్, ఆస్తి, నీటి పన్నులు, ఆర్‌టీఏ, రిజిస్ట్రేషన్, రెవెన్యూ తదితర సేవల కోసం వీటికే ఎక్కువగా వెళుతుంటారు. అక్కడ సర్వీసు ఛార్జీలు చెల్లించుకొని నిర్ణీత తేదీకి సర్టిఫికెట్లను కేంద్రాల నిర్వాహకులు అందజేస్తుంటారు. కులధ్రువీకరణ, నివాస, ఆదాయం వంటి సర్టిఫికెట్లను అడ్మిషన్ల సమయంలో విద్యా సంస్థలు కోరుతుంటాయి. దాంతో అందరూ మీ-సేవ కేంద్రాల వైపే చూస్తుంటారు. ఒకసారి కులధ్రువీకరణ పత్రం ఇచ్చిన తర్వాత మళ్లీ తాజాగా తీసుకురావాలని కోరవద్దని ప్రభుత్వం ఆదేశించినా వివిధ శాఖలు వాటిని బేఖాతరు చేస్తున్నాయి. ఎప్పటికప్పుడు తాజాగా కులధ్రువీకరణ పత్రం తీసుకురమ్మని ఆ జ్ఞాపిస్తున్నాయి. అయితే ఈ సందర్భంగా విద్యార్థుల అవసరాన్ని సొమ్ము చేసుకొనేందుకు కొంత మంది రెవెన్యూ ఉద్యోగులు మైగ్రేషన్ సర్టిఫికేట్ తీసుకురావాలని చెబుతున్నారు. ఆ సర్టిఫికేట్ తెచ్చుకోలేక దళారులను ఆశ్రయించి రూ. 5 వేలు సమర్పించుకొన్న తర్వాత కుల ధ్రువీకరణ పత్రం వారి చేతికి అందుతున్నది. కాగా మీ-సేవ కేంద్రాల వలన రోజుకు రూ. కోటి వరకు ఆదాయం ప్రభుత్వానికి సమకూరుతుంటుంది. గత 15 రోజులుగా నిలిచిపోవడం వలన ఆ మేరకు ప్రభుత్వానికి నష్టం జరిగింది. దీని దృష్ట్యా తక్షణమే సర్వీసులు పునరుద్ధరించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

తీరం.. అప్రమత్తం

- మూడు రోజులుగా వర్షం
- బ్యారేజి నుంచి దిగువకు నీటి విడుదల
- ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టిన అధికారులు
- వీడని వర్షాలతో వెద పెట్టిన వరికి కొంత మేర నష్టం

బాపట్ల(ఆంధ్రజ్యోతి), తాడేపల్లి టౌన్, రేపల్లె, గుంటూరు సిటీ, జూలై 20: అల్పపీడన ప్రభావంతో మూడు రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తుఫాను ఒడిస్సా వైపునకు వెళ్లడంతో శనివారం మధ్యాహ్నం వరకు ఓ మోస్తరు వర్షం పడింది. కృష్ణానది పరీవాహక ప్రాంతంతో పాటు ఎగువన భారీగా కురుస్తున్న వర్షాలతో కృష్ణమ్మ జలకళను సంతరించుకుంటోంది. నదిపై శ్రీశైలం జలాశయానికి ఎగువన ఉన్న ప్రాజెక్టులు నిండుకుండల్లా మారడంతో గేట్లు ఎత్తారు. దీంతో దిగువకు కృష్ణమ్మ పరుగులు పెడుతూ వస్తోంది. ఇదే సమయంలో వర్షాలు


రేపల్లె వద్ద పొలాల్లో నిలిచిన వర్షపునీరు




కూడా విస్తారంగా కురుస్తున్నాయి. అదే సమయంలో పట్టిసీమ నుంచి కూడా గోదావరి జలాలు వస్తుండడంతో ప్రకాశం బ్యారేజీకి వరద పోటెత్తింది. దీంతో నాలుగు గేట్లు తెరిచి నీటిని కిందకు వదిలారు. ఈ పరిస్థితుల్లో బ్యారేజికి దిగువన ఉన్న తీర ప్రాంతప్రజలతో పాటు బాపట్ల జిల్లాలోని తీరప్రాంత గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ఈ ఏడాది వర్షాకాలం సీజన్‌లో తొలిసారిగా ప్రకాశం బ్యారేజి దిగువకు వరద నీటిని అధికారులు శనివారం విడుదల చేశారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల ధాటికి ఎగువన ఉన్న మున్నేరు, వెలగలేరు, కట్టలేరు, కీసర, తదితర వాగుల నుంచి 7100 క్యూసెక్కుల వరద నీరు ప్రకాశం బ్యారేజి రిజర్వాయర్‌కు వచ్చి చేరుతున్నట్లు నీటి పారుదల శాఖ జేఈ దినేష్ తెలిపారు. బ్యారేజి వద్ద 12 అడుగుల నీటి మట్టం నమోదు అవుతుండగా 8 గేట్లను ఒక అడుగుమేర ఎత్తి 5800 క్యూసెక్కుల నీరు దిగువకు వదులు తున్నారు. అలాగే తూర్పు, పశ్చిమ డెల్టా కాల్వలకు 1300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు జేఈ తెలిపారు. వర్షం కోసం ఎదురు చూసిన రైతులు ప్రస్తుతం కురుస్తోన్న వర్షాలతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని మండలా ల్లో మినహా మిగిలిన అన్ని ప్రాంతాల్లోని పంటలకు ఈ వానలు మేలే అన్న మాట వినిపిస్తోంది. చెరువులు, కుంటలు నీటితో కళకళలాడుతున్నాయి. భూగర్భ జలాలు కూడా పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు. తెరిపిస్తే అన్ని రకాల పంటలు సాగు చేసుకోవచ్చని రైతులు చెబుతున్నారు. పల్లపు ప్రాంతాల్లో వెద పెట్టిన వరికి కొంత మేర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గుంటూరు జిల్లాలో సగ టున 73 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదైంది.

బాపట్ల ఎస్పీ డూడీ పరిశీలన..

రేపల్లె మండలం పెనుమూడి వంతెన వద్ద కృష్ణానది ప్రవాహాన్ని బాపట్ల ఎస్పీ తుషార్‌డూడీ శనివారం పరిశీలించారు. అల్పపీడన ప్రభావం మరో రెండు రోజులు ఉండనుందనే వాతావరణ శాఖ సంకేతాల దృష్ట్యా విధుల్లో నిర్లక్ష్యం ఉండరాదని సిబ్బందికి ఎస్పీ సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లోకి ముంపు ప్రాంత ప్రజలు వెళ్లాలని, తక్షణ సహాయం కొరకు 100కు డయల్ చేయాలని తెలిపారు. రేపల్లె డీఎస్పీ కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మట్లాడుతూ కరకట్ట వెంబడి ఉన్న గ్రామాలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా సేవలకు పోలీసులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ కె.నజీర్‌బేగ్, తదితరులు ఉన్నారు.



ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు విడుదల అవుతున్న వరదనీరు



మిర్చి మాంద్యం

- నెలలుగా పెరగని ధర
- బోర్డు తిప్పేస్తున్న వ్యాపారులు
- ఆర్థికంగా చితికిపోతున్న రైతులు
- పోలీసులను ఆశ్రయిస్తున్న బాధితులు
- ఇటీవల పదిమందికి పైగా వ్యాపారులు అదృశ్యం
- న్యాయం చేయలేని స్థితిలో గుంటూరు మార్కెట్ కమిటీ
- మార్కెటింగ్ చట్టాన్ని సవరించకపోతే రైతుల మెడకు ఉరే

గుంటూరు, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మిర్చి.. ఎర్ర బంగారం లావాదేవాల్లో నెలకొన్న మాంద్యం రైతులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నది. కమీషన్, ఎగుమతి వ్యాపారులు అప్పు తీసుకొచ్చి రైతుల వద్ద మిర్చిని కొనుగోలు చేసి శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసి నెలల తరబడి ఎదురు చూస్తున్నా మార్కెట్‌లో ధర ఏమాత్రం పెరగడం లేదు. దీంతో అప్పులు పెరిగిపోయి వ్యాపారులు బోర్డు తిప్పేస్తున్నారు. రైతులకు చెల్లించాల్సిన బాకీలు చూస్తే రూ.కోట్లలో ఉంటే తమ వద్ద ఆస్తులు రూ.లక్షల్లోనే ఉన్నాయని, వాటిని విక్రయించి సర్దుబాటు చేయాలని ఇన్‌సాల్వెన్స్ పిటీషన్(ఐపీ)లు దాఖలు చేస్తున్నారు. ఇటీవల కాలంలో 10 మందికి పైగా వ్యాపారులు ఇలా అదృశ్యం కావడంతో రైతులు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి సరుకు విక్రయానికి తీసుకురావాలంటేనే భయపడిపోతున్నారు. ఏ రోజున ఏ వ్యాపారి అదృశ్యం అన్న వార్త వినాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది మిర్చి విస్తీర్ణం పెరగడంతో దిగుబడి భారీగా వచ్చింది. మరోవైపు చైనా, బంగ్లాదేశ్, సింగపూర్, మలేషియా, శ్రీలంక తదితర దేశాలకు ఎగుమతులు నిలిచిపోవడంతో ఈ సంవత్సరం మిర్చి సీజన్‌లోనే మాంద్యం నెలకొన్నది. అయితే మార్కెట్ పెరుగుతుందన్న ఆశతో కమీషన్ వ్యాపారులు, ఎగుమతిదారులు అప్పులు తీసుకొచ్చి రైతుల వద్ద మిర్చిని కొనుగోలు చేశారు. అయితే రైతులకు పూర్తిస్థాయిలో నగదు చెల్లించకుండా 50 శాతం ఇచ్చి మిగతాది సరుకు అమ్మగానే ఇస్తామని చెప్పి కోల్డ్‌స్టోరేజ్‌లలో నిల్వ పెట్టారు.

రైతులకు రూ.కోట్లలో బకాయిలు

ఇటీవల గురజాలకు చెందిన ఓ ఫరం రూ.10 కోట్ల మేరకు రైతులకు బకాయిలు ఎగ్గొట్టింది. భవాని చిల్లీస్ ట్రేడింగ్ అనే సంస్థ అయితే దాదాపుగా రూ.50 కోట్ల మేరకు బకాయి పడిందని రైతులు చెబుతున్నారు. ఇదేవిధంగా కనకయ్య, జీరో రామయ్య, యాగ్రోక్రాఫ్స్, టీ వెంకటేశ్వరరావు, జేఎండీ, జేఎంజే, విజయకృష్ణ ట్రేడర్స్, వీఎస్‌ఆర్ ట్రేడర్స్ నాగిరెడ్డి, వరుణ్ ఎక్స్‌పోర్ట్స్ నిర్వాహకులు రైతులకు పెద్దమొత్తం లోనే బకాయి పడ్డారు. రైతులు వారి చుట్టూ తిరిగి తాము మోసపోయామని ప్రతీ సోమవారం కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల్లో జరిగే పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టమ్‌కు వచ్చి తమ గోడును వెళ్లబోసుకుంటూ న్యాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

రూ.2 వేలకు పైగా తగ్గిన ధర

ఈ సంవత్సరం మార్చితో పోల్చి చూస్తే మిర్చి ధరలు పతనమయ్యాయి. క్వింటాల్‌కు రూ.2 వేల వరకు తగ్గింది. గుంటూరు మిర్చియార్డుకు ఎక్కువగా ఆర్మూరు, తేజ, 334, విత్తన రకాలు, సింజెంటా బ్యాడిగి వంటివి వస్తాయి. అలానే తాలుకాయలు కూడా పెద్దఎత్తున విక్రయాలు జరుగుతాయి. సీజన్‌కు ముందు నాణ్యతని బట్టి తేజ వెరైటీ ధర క్వింటాల్ రూ.22 వేల వరకు ఉన్నది. నేడు రూ.18 వేల లోపే ధర లభిస్తున్నది. తాలుకాయలకు అయితే క్వింటాల్‌కు రూ.6 వేలు కూడా రావడం లేదు. ఒకప్పుడు సింజెంటా బ్యాడిగి క్వింటాల్ రూ. 30 వేలకు పైగా ధర ఉంటే నేడు రూ.13 వేలకే లభిస్తున్నది. ఈ కారణంగా క్రెడిట్ తీసుకొచ్చి రైతుల వద్ద మిర్చిని కొనుగోలు చేసిన వారు నిలదొక్కుకోలేని పరిస్థితి నెలకొన్నది.

వైసీపీ సానుభూతిపరులతో నిండిపోయిన అసోసియేషన్

గుంటూరు మిర్చియార్డులో కమీషన్ వ్యాపారుల అసోసియేషన్ అంతా వైసీపీకి కొమ్ముకాసే సామాజిక వర్గీయులతో నిండిపోయి ఉన్నది. దీంతో అసోసియేషన్‌ని ఆశ్రయించినా ఎలాంటి ఉపయోగం లేకుండా పోతున్నదని రైతులు ఆవేదన చెందుతున్నారు. మరోవైపు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నా కమీషన్, ఎగుమతి వ్యాపారులు మోసం చేస్తే ఎలాంటి చర్యలు తీసుకోలేని నిస్సహాయ స్థితి. కేవలం నామమాత్రంగానే బ్యాంకు గ్యారెంటీలు మార్కెట్ కమిటీ వద్ద ఉంటాయి. అవి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల లోపే ఉంటాయి. ఈ మొత్తం కూడా మార్కెట్ కమిటీకి అద్దె, ఫీజు ఎగ్గొడితే రికవరీ చేసుకోవడానికి మాత్రమే. రైతులకు దీని నుంచి పరిహారం ఇప్పించలేని పరిస్థితి. మార్కెట్ కమిటీ ఎంతసేపటికీ మార్కెట్ ఫీజు వసూలు చేసుకోవడం పైనే దృష్టి పెడుతుంది తప్ప వ్యాపారులు చేస్తున్న లావాదేవీలను క్రమబద్ధీకరించడం లేదు. ఇది కూడా వ్యాపారులు బోర్డు తిప్పేయడానికి కారణమౌతున్నది. ఈ నేపథ్యంలో మార్కెటింగ్ చట్టంలో సవరణలు చేయడంతో పాటు ఎవరికి పడితే వారికి కమీషన్, ఎక్స్‌పోర్టు లైసెన్సులు ఇవ్వకుండా నియంత్రించే విధంగా చర్యలు చేపట్టకపోతే మిర్చి రైతుల మెడకు ఉరితాళ్లు తప్పేలా లేవు.



భార్గవ్ తేజ (గుంటూరు జేసీ)
ధనుంజయ్ (పల్నాడు జేసీ)
నవీన్ (సీఆర్‌డీఏ అదనపు కమిషనర్)
దినేష్‌కుమార్ (గుంటూరు కమిషనర్)

బదిలీలు.. నియామకాలు

గుంటూరు, నరసరావుపేట, జూలై 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం శనివారం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. ఇందులో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని ఒకరు బదిలీ కాగా నలుగురికి పోస్టింగ్‌లు దక్కాయి. గతంలో జరిగిన బదిలీల్లో గుంటూరు, పల్నాడు జేసీలు ఉద్యోగోన్నతిపై కలెక్టర్లుగా వెళ్లారు. ఈ క్రమంలో అప్పటి నుంచి ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. శనివారం జరిగిన బదిలీల్లో గుంటూరు జాయింట్ కలెక్టర్‌గా అమిలినేని భార్గవ్‌తేజ, పల్నాడు జాయింట్ కలెక్టర్‌గా గనోర్ సూరజ్ ధనుంజయ్ నియమితులయ్యారు. 2018 సివిల్స్ బ్యాచ్‌కు చెందిన భార్గవ్‌తేజ కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఆయన సర్వీసుని మున్సిపల్ పరిపాలన శాఖ నుంచి ఉపసంహరించి గుంటూరు జేసీగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువరించింది. అనంతపురం జిల్లా కనగాని పల్లె మండలంలోని సోమరవాండ్లపల్లెకు చెందిన భార్గవతేజ తొలిసారి ఇండియన్ రైల్వేకి, రెండో సారి ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్‌కి ఎంపికయ్యారు. రెవెన్యూ సర్వీసులో శిక్షణలో ఉండగానే మూడో ప్రయత్నంలో అఖిల భారత స్థాయిలో 88వ ర్యాంకు సాధించారు. భార్గవ్‌తేజ కొంతకాలం తూర్పు గోదావరి జిల్లాలో హౌసింగ్ జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహించారు.

పల్నాడుకు రెండో జాయింట్ కలెక్టర్‌గా..

పల్నాడు జిల్లాకు రెండో జాయింట్ కలెక్టర్‌గా గనోర్ సూరజ్ ధనుంజయ్ నియమితులయ్యారు. రామచంద్రాపురం గిరిజన సంక్షేమ ప్రాజెక్టు అధికారిగా ఉన్న ధనుంజయ్ తాజా బదిలీల్లో పల్నాడు జిల్లాకు బదిలీ అయ్యారు. ధనుంజయ్ 2018 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అధికారి. పల్నాడు జేసీగా ఉన్న శ్యాంప్రసాద్ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా ఈ నెల 2న బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. సోమవారం ధనుంజయ్ బాధ్యతలు స్వీకరిస్తారని కలెక్టరేట్ వర్గాలు తెలిపాయి.

సీఆర్‌డీఏ అదనపు కమిషనర్‌గా నవీన్

ఏపీసీఆర్‌డీఏ అదనపు కమిషనర్‌గా ఎం. నవీన్ నియమితులయ్యారు. 2019 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన నవీన్ ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా జేసీగా ఉన్నారు. గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మికి నవీన్ భర్త అవుతారు.

ఏపీ ట్రాన్స్‌కోకు గుంటూరు కమిషనర్ కీర్తి

గుంటూరు (కార్పొరేషన్): గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి బదిలీ అయ్యారు. ఈ క్రమంలో ఇక్కడకు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఉన్న కొత్తమాసు దినేష్ కుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం తాజాగా బదిలీ చేసింది. 2017 ఐఏఎస్ బ్యాచ్‌లో దినేష్‌కుమార్ ఆరో ర్యాంకు సాధించారు. విజయవాడకు చెందిన ఆయన తొలి పోస్టింగ్‌లో తెనాలి సబ్ కలెక్టర్‌గా పని చేశారు. అక్కడి నుంచి బదిలీపై నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఆ తర్వాత సత్య సాయి జిల్లా జేసీగా ఒక రోజు, ఆ తర్వాత రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా చేశారు. 2022 ఏప్రిల్ నుంచి కమిషనర్‌గా విధుల్లో ఉన్న దినేష్‌కుమార్‌ని తాజా బదిలీల్లో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇక గుంటూరు కమిషనర్‌గా ఉన్న కీర్తిని విజయవాడలోని ఏపీ ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు.

నిధుల రాబట్టేందుకు బాధ్యతలు

- ఎంపీల భేటీలో చంద్రబాబు నిర్ణయం

గుంటూరు, జూలై 20 (ఆంధ్రజ్యోతి): కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు సీఎం చంద్రబాబు మంత్రులు, ఎంపీలను కేంద్ర మంత్రులకు మ్యాపింగ్ చేశారు. శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన కూటమి ఎంపీల సమావేశంలో చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మంత్రి లోకేశ్‌ను సమన్వయం చేసుకుని కార్పొరేట్ వ్యవహారాలకు సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్‌తో కలిసి ప్లానింగ్ శాఖకు సంబంధించి కేంద్ర మంత్రి రావు ఇంద్రజీత్‌సింగ్, రాష్ట్ర మంత్రి ఫరూక్‌తో కలిసి మైనార్టీ వ్యవహారాలపై కేంద్ర మంత్రి కిరణ్‌రిజీజుతో చర్చించి నిధులు రాబడతారు. బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్ రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణితో సమన్వయం చేసుకుని గిరిజన శాఖకు సంబంధించి కేంద్ర మంత్రి ఓరం, రాష్ట్ర మంత్రి ఫరూక్‌తో సమన్వయం చేసుకుని లా అండ్ జస్టిస్‌కు సంబంధించి కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘావల్‌తో, రాష్ట్ర మంత్రి బాలవీరాంజనేయ స్వామితో కలిసి కేంద్ర మంత్రి డాక్టర్ వీరేంద్రకుమార్‌కు నివేదించి నిధులు మంజూరుకు కృషి చేస్తారు. కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో సమన్వయం చేసుకుని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని తరచుగా కలుస్తారు. కమ్యూనికేషన్ల అంశాలను మంత్రి లోకేశ్ ద్వారా కేంద్ర మంత్రి పెమ్మసాని తెలుసుకుని నిధుల మంజూరు కోసం కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు నివేదిస్తారు. ఈ విధంగా రాష్ట్ర మంత్రులు, ఎన్‌డీఏ ఎంపీలను కేంద్ర మంత్రులతో మ్యాపింగ్ చేశారు.

జీజీహెచ్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న పెమ్మసాని, పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యేలు



- అసంపూర్తి భవనాలపై నివేదిక ఇవ్వండి
- రోగులకు తగిన సౌకర్యాలు కల్పించకపోతే చర్యలు
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని వ్యాఖ్యలు
- గంటకు పైగా జీజీహెచ్‌పైనే సమీక్ష

6లో..



పెమ్మసానికి వినతిపత్రం అందజేస్తున్న నీటి సంఘాల ప్రతినిధులు, పక్కన ఎమ్మెల్యే నసీర్

కృష్ణానది యాజమాన్య బోర్డును విజయవాడలోనే ఏర్పాటుచేయాలి

● పెమ్మసానికి నీటి సంఘాల ప్రతినిధుల విజ్ఞాపన

గుంటూరు(తూర్పు), జూలై 20: వైసీపీ ప్రభుత్వంలో అనాలోచితంగా విశాఖ పట్నంలో కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి)ను ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లో ఆయనకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కేంద్ర జలశక్తి శాఖ ఆదేశాల మేరకు విజయవాడలోనే కేఆర్ఎంబి కార్యాలయం ఏర్పాటుచేయడానికి 2015లో ఇబ్రహీంపట్నంలో భవనాలను పరిశీలించారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కూడా 2020 జూన్, ఆగస్టులలో ఆ కార్యాలయాన్ని విజయవాడలోనే ఏర్పాటుచేయాలని అప్పటి ప్రభుత్వం కేంద్ర జలశక్తి శాఖకు లేఖలు రాసిందని గుర్తుచేశారు. దీనికి విరుద్ధంగా 2020 డిసెంబరులో కేఆర్ఎంబి కార్యాలయాన్ని కృష్ణా బేసిన్ దాటి విశాఖపట్నంలో ఏర్పాటుచేయాలని గత ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకోవటం చాలా దారుణమన్నారు. ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించి విజయవాడలోనే కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని ఈ సందర్భంగా పెమ్మసాని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసినవారిలో నీటి సంఘాల ప్రతినిధులు ఝైనేని మురళీకృష్ణ, యనమద్ది పుల్లయ్యచౌదరి, గుండపనేని శ్రీనివాసరావు, కట్టా కోటయ్య, అంకాళ్ళ ప్రభుదాసు, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు.

జీజీహెచ్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

● అసంపూర్తి భవనాలపై నివేదిక ఇవ్వండి
● రోగులకు తగిన సౌకర్యాలు కల్పించకపోతే చర్యలు
● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని వ్యాఖ్యలు
● గంటకుపైగా జీజీహెచ్‌పైనే సమీక్ష

గుంటూరు(తూర్పు), జూలై 20: జీజీహెచ్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అవసరమని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం, కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్‌తో కలిసి జీజీహెచ్, రైల్వే, ఆర్అండ్‌బీ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీజీహెచ్‌పై గత సమావేశంలో చర్చించిన అంశాల వారీగా సమీక్షించారు. అధికారులను ఉద్దేశించి పెమ్మసాని మాట్లాడుతూ జీజీహెచ్‌లో రెండో సీటీస్కాన్‌కు మరమ్మతులు చేసి అందుబాటులోకి తేవాలన్నారు. ఫిర్యాదుల స్వీకరణ కోసం ప్రత్యేకబాక్సును, డాక్టర్ల పేర్లు, అందుబాటులో ఉండే సమయం వివరాల పట్టికను ఏర్పాటుచేయాలన్నారు. పలు విభాగాల్లో ఏసీల కొనుగోలుకు సీఎస్ఆర్ నిధుల ద్వారా సమీకరణకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. రోగుల రద్దీ ఎక్కువగా ఉన్న విభాగాల్లో స్వచ్ఛందంగా సేవలందించేందుకు ముందుకువచ్చే వైద్యుల సేవలు వినియోగించుకోవాలన్నారు. ఎంపీ లాండ్స్ నిధులతో నిర్మిస్తున్న రోగుల సహాయకుల వెయిటింగ్‌హాల్ పెండింగ్ పనుల నిర్మాణానికి అధికధరలు కాంట్రాక్ట్ ఇవ్వటంపై విజిలెన్స్ విచారణకు అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం పోలీస్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగుల నియామ కం, కొనసాగుతున్న అభివృద్ధి పనులపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువె ళ్తానని తెలిపారు. అనంతరం రైల్వే, ఆర్అండ్‌బీ అధికారులతో నిర్వహించిన సమీక్షలో పెమ్మసాని మాట్లాడుతూ జిల్లాలో ఆర్వోబీ, ఆర్‌యూబీల నిర్మాణం, పెండింగ్ పనులపై రైల్వే అధికారులు వివరాలు అందిస్తే రైల్వేశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. భూసేకరణకు సంబంధించిన సర్వే వివరాలు సిద్ధం చేయాలన్నారు. బుర్రిపాలెం రైల్వేట్రాకు వద్ద ఆర్‌యూబీ నిర్మాణానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు. జిల్లాలో జాతీయరహదారికి అనుసంధానమైన రహదారుల అభివృద్ధికి ప్రతిపాదనలు అందిస్తే నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైల్వేట్రాకు కింద నుంచి వెళుతున్న నగరపాలక సంస్థ మెండివాగు డ్రెయిన్ విస్తరణకు రైల్వే అధికారులు ప్రతిపాదనలు అందించాలన్నారు. ఈ సందర్భంగా కంతేరు వద్ద ఆర్‌యూబీలో వర్షం నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, నందివెలుగు రోడ్డులోని ఆర్వోబీ పెండింగ్ పనులు పూర్తిచేయాలని, ఇటీవల నూతనంగా నిర్మించిన రోడ్లు పాడైపోయాయని, వాటికి వెంటనే మరమ్మతులు చేయించాలని ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి ఎమ్మెల్యేలు తెచ్చారు. సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.టీటీకే రెడ్డి, సీపీఓ శేషశ్రీ, ఆర్అండ్‌బీ ఎస్ఈ రాజానాయక్, ఈఈ సమర్పణరావు, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ శ్రీధర్, సీఎస్ఆర్ఎంఓ డా.టీబీ సతీష్‌కుమార్, జేడీ చిన్నం సుధారాణి పాల్గొన్నారు.జీజీహెచ్, ఆర్అండ్‌బీ, రైల్వే, వ్యవసాయం అంశాలపై రెండుగంటలపాటు సమీక్ష నిర్వహించాలని తొలుత పెమ్మసాని నిర్ణయించారు. సమయాభావం వల్ల జిల్లా వ్యవసాయంపై మరోసారి సమీక్ష చేస్తానని చెప్పారు.



జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న పెమ్మసాని, పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యేలు

రాజకీయాల్లో జాగ్రత్త లేకుంటే ఇబ్బందులు పడతారు

● గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ళ, జూలై 20: రాజకీయాలలో ఎవరైనా జాగ్రత్తగా వుండాలని లేకపోతే ఇబ్బందులు పడతారని యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ సమ్మిట్‌లో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ, అవమానాలు ఎదుర్కొని ఏ రీతిగా తిరిగి నిలబడాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని చూసి ప్రతిఒక్కరూ నేర్చుకోవాలని అన్నారు. 2019లో చంద్రబాబునాయుడుకి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చాం అని చెప్పుకున్న వాళ్లకు 2023లో తెలంగాణలో రేవంత్‌రెడ్డి ఊహించని రీతిలో రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారన్నారు. యరపతినేని ప్రసంగిస్తున్నంత సేపు రేవంత్‌రెడ్డి చిరునవ్వులు చిందిస్తూ పలుమార్లు సభికులకు అభివాదం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం నుంచి నేటి రాజకీయాల వరకు పలు సామాజిక వర్గాలకు చెందిన యువకులు ఈ స్థాయిలో వున్నారంటే ఆ ఘనత స్వర్గీయ ఎన్టీఆర్‌దేనన్నారు. 28 ఏళ్ల వయసుకే 1994లో తాను మొదటిసారి పోటీచేసి గెలిచానని తెలిపారు. తనలాంటి వారెందరికో కులాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత అన్న నందమూరి తారకరామారావుదే అన్నారు. ఎన్టీఆర్ వల్లనే అనేకమంది కేంద్ర మంత్రులుగా, ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా అవకాశాలను అందిపుచ్చుకున్నారని యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. తాను ఏడుసార్లు ఒకే నియోజకవర్గం నుంచి పోటీ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. నేటి రాజకీయాలలో వున్నవారు పరస్పరం గౌరవించలేని వ్యక్తులు కొందరు వున్నారని యరపతినేని అన్నారు. కులాలకు అతీతంగా అన్నివర్గాలను గౌరవించే, వ్యక్తిత్వం వున్న కులం కమ్మకులమన్నారు. ముందుగా గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేశారు. యరపతినేని అనంతరం మాట్లాడిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గురజాల ఎమ్మెల్యే యరపతినేని నాకు మంచి మిత్రుడు సన్నిహితుడని అన్నారు. యరపతినేని శ్రీనివాసరావుతో వున్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రాంతాలకు అతీతంగా కమ్మ సామాజికవర్గం నన్ను ఎంత అభిమానిస్తుందో ఆయన మాటల్లో స్పష్టమవుతుంది. నన్ను అన్ని విధాల ఆదరించిన వారి ప్రేమాభిమానాలు మర్చిపోలేను....అంటూ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

ఎస్ఆర్ఎంలో సైన్స్ అవగాహనా సదస్సు

మంగళగిరి సిటీ, జూలై 20: మంగళగిరిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నానో జాతర పేరిట శనివారం ప్రత్యేక సైన్స్ అవగాహనా సదస్సు జరిగింది. బెంగుళూరుకు చెందిన నానో అండ్ సాఫ్ట్ మేటర్ సైన్స్ కేంద్రం, ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలు సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాయి. ప్రధానంగా విద్యార్థులకు నానో సైన్స్ రంగాల్లో వస్తున్న మార్పులు, జరుగుతున్న అభివృద్ధి, వాటి ప్రయోజనాలను వివరించే లక్ష్యంతో ఈ నానో జాతరను ఏర్పాటు చేశారు. నానో అండ్ సాఫ్ట్ మేటర్ సెంటర్ డైరెక్టర్ బీవీఎల్ ప్రసాద్ నానో సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాల్లో క్విజ్ పోటీలను నిర్వహించగా, విజయవాడకు చెందిన మేరీ స్టెల్లా, ఆంధ్రా లయోలా, కేబీఎన్ కళాశాలల విద్యార్థులు మొదటి మూడు స్థానాలను దక్కించుకున్నారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన వివిధ కళాశాలల నుంచి 300 మంది విద్యార్థులు, అధ్యాపకులు నానో జాతరకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ డీన్ డాక్టర్ సీవీ టామీ, కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.



డైరెక్టర్ ప్రసాద్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ఎస్ఆర్ఎం ప్రతినిధులు

రాష్ట్రంలో శవం కన్పిస్తే జగన్‌లోని సైకో నిద్ర లేస్తాడు

ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట అర్బన్, జూలై 20: రాష్ట్రంలో శవం కన్పిస్తే చాలు జగన్‌రెడ్డిలోని సైకో మళ్ళీమళ్ళీ నిద్ర లేస్తాడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. కానీ ఆయన జిమ్మిక్కులు, శవ రాజకీయాల్లోనే.. ఇటీవల ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించిన విషయాన్ని జగన్ గుర్తు పెట్టుకోవాలన్నారు. జగన్ వికృత మనస్తత్వం గుర్తించే వైనాట్ 175 అని విర్రవీగిన వ్యక్తిని ఎన్నికల్లో ప్రజలు 151 నుంచి 11కు తెచ్చినా బుద్ధి రాలేదన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన హత్యోదంతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ పబ్బం గడుపుకోవాలని జగన్‌రెడ్డి పడుతున్న అవస్థలు చూస్తుంటే అసహ్యం కలుగుతోందన్నారు. ఐదేళ్లు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఎక్కడికి వెళ్ళి ఏం మాట్లాడాలనే కనీస విచక్షణ కూడా జగన్‌రెడ్డి కోల్పోయినట్టు కన్పిస్తుందన్నారు. బిడ్డపోయిన బాధలో ఉన్నవారికి పరామర్శల్లో రాజకీయ ప్రసంగాలు, అమ్మఒడి, ఇతర పథకాల ప్రస్తావన ఎందుకో సమాధానం చెప్పాలన్నారు. అన్నింటికీ మించి జగన్ పెంచిపోషించిన హత్యా రాజకీయాలతోనే ఇన్ని హత్యలు, దాడులు జరుగుతున్నది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. తన రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ఐదేళ్లపాటు యువతకు గంజాయి, కత్తులు అందించిన జగన్ పాపాలకు ఫలితమే ఇప్పుడు ఎన్నో ప్రాణాలు పోతున్నాయనేది చేదు నిజం అని వాపోయారు. ఇంత జరుగుతున్నా బాధితులకు ఊరట కంటే విద్వేషాలు ఎగదోయటమే లక్ష్యంగా జగన్ శవయాత్రలు సాగిస్తున్నారన్నారు. దానికి ముందుగా తన అనుకూల మీడియా తప్పుడు పోస్టులతో ప్రజల మధ్య, వర్గాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇవన్నీ చూస్తుంటే కోర్టు విచారణల నుంచి, అసెంబ్లీ సమావే శాల నుంచి తప్పించుకోవటానికే జగన్ దొంగ నాటకాలు ఆడుతున్నట్టు కన్పిస్తుంద న్నారు. నెల రోజుల్లోనే ఏదో జరిగిపోయిందని గావు కేకలు పెడుతూ ప్రధానికి లేఖ రాసి ఢిల్లీలో దీక్ష చేస్తున్నాను అంటున్న జగన్ తన ఐదేళ్ల రక్తచరిత్రపై కూడా ప్రధానికి మరో సవివరమైన లేఖ రాయాలని ప్రత్తిపాటి సూచించారు.

యోగాతో నాడీ రుగ్మతలను అధిగమించాలి

● ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ సూచన
● ఘనంగా ప్రారంభమైన 'ఏపీ న్యూరోకాన్'

గుంటూరు (మెడికల్), జూలై 20: నేటి ఒత్తిళ్లతో కూడిన సమాజంలో నరాలు, నాడీ సంబంధ రుగ్మతల బారినుంచి ప్రజలకు నివారణ కల్పించేందుకు యోగా, మెడిటేషన్ వంటివి ఎంతగానో తోడ్పతాయని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ తెలిపారు. శనివారం ఇన్నర్ రింగ్‌రోడ్‌లోని శ్రీకన్వెన్షన్‌లో ఆంధ్రప్రదేశ్ న్యూరో సైంటిస్ట్స్ అసోసియేషన్ (ఏపీ ఎన్ఎస్ఏ) 31వ వార్షిక సదస్సు ఏపీ న్యూరోకాన్ 2024లో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. తొలుత ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌తో పాటు ఏపీ ఎన్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పీ విజయ తదితరులు జ్యోతి ప్రజ్వలనతో సదస్సును ప్రారంభించారు. పీజీఐ, చండీఘర్ డైరెక్టర్, న్యూరో ఆప్తమాలజిస్ట్ డాక్టర్ వివేక్‌లాల్ మాట్లాడుతూ కృత్రిమ మేధ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా రోగుల వైద్యచికిత్సల్లో వైద్యుడు తన మేధస్సును వాడాలని, కేవలం యాంత్రికంగా వైద్య పరిజ్ఞానంపై ఆధారపడటం తగదని సూచించారు. సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బాబ్జీ శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ ఈ సదస్సులో సీనియర్ వైద్యులు తమ అనుభవం రంగరించి చేసే ప్రసంగాలు, కేసు స్టడీలు యువవైద్యులకు ఎంతగానో తోడ్పడతాయన్నారు. కార్యక్రమంలో ఇండియన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దేబాశిష్‌చౌదరి, ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నిర్మల్ సూర్య, డాక్టర్ మానస్ పాణిగ్రాహి, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ వీఆర్ తారక్‌నాథ్, సెక్రటరీ డాక్టర్ నూతక్కి శ్రీనివాసరావు, సైంటిఫిక్ కమిటీ చైర్మన్ ఎన్‌వీ సుందరాచారి తదితరులు ప్రసంగించారు. అనంతరం సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ జాగర్లమూడి మురళీకృష్ణ శర్మ, న్యూరోసర్జన్ డాక్టర్ బీ దిబ్బల్‌రావులకు జీవిత సాఫల్య అవార్డులు అందజేశారు. దిబ్బల్‌రావు సభకు రాలేకపోవడంతో ఆయన తరఫున ప్రొఫెసర్ మల్లేశ్వరరావు అవార్డు అందుకున్నారు. అనంతరం జరిగిన సైంటిఫిక్ సెషన్‌లో పలువురు ప్రముఖ వైద్యులు వివిధ అంశాలపై ప్రసంగించారు. మెడికల్ పీజీ విద్యార్థులకు పోస్టర్ ప్రజంటేషన్ నిర్వహించారు. ఆదివారం కూడా సదస్సు కొనసాగుతుంది.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ విజయ తదితరులు

మహనీయులను స్మరించుకున్న వీసీ

పెదకాకాని, జూలై 20: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్‌ఛార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు శనివారం పలువురు మహనీయులను స్మరించుకున్నారు. యూనివర్సిటీ మెయిన్ గేటు వద్ద ఆచార్య నాగార్జున విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం అక్కడి నుంచి జాతిపిత మహాత్మా గాంధీ, బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మా జ్యోతిరావుపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు కూడా వీసీ పూలమాలలు వేశారు. మహనీయుల త్యాగాలతో దేశ ప్రతిష్ఠ ఇనుమడించిందన్నారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నాంది పలకాలని సూచించారు. వీసీ వెంట ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్య కోల్, ప్రిన్సిపాల్స్ స్వరూపరాణి, సిద్దయ్య, జాన్సన్, ప్రమీలారాణి, శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపక సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాగరాజు, వెంకటేశ్వర్లు, సింహాచలం, మధుబాబు, అశోక్‌కుమార్, త్రిమూర్తిరావు, మల్లికార్జున, చెన్నారెడ్డి, పూర్ణచంద్రరావు, సోమశేఖర్, వికాస అధ్యక్ష కార్యదర్శులు టి.అనిల్‌కుమార్, కావూరి శ్రీనివాసరావు, దినసరి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి.రాము, టీఎన్టీయూసీ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు వి.విష్ణుప్రసాద్, టీఎన్ఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏబీవీపీ విద్యార్థి సంఘాల నాయకులు, డైలీ వేజ్ నాయకులు నంబూరు సాంబయ్య, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



దిగువ సన్నిధిలో పూజలు నిర్వహిస్తున్న సమీరా నజీర్

నృసింహుని దర్శించుకున్న గవర్నర్ సతీమణి

మంగళగిరి, జూలై 20: రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సతీమణి సమీరానజీర్ శనివారం మంగళాద్రి క్షేత్రాన్ని దర్శించారు. దిగువసన్నిధిలో దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆమెకు స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద పూజల అనంతరం శ్రీలక్ష్మీ నృసింహస్వామి, శ్రీరాజ్యలక్ష్మీ అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. దేవదాయశాఖ సహాయ కమిషనర్, ఆలయ ఈవో అన్నపురెడ్డి రామకోటిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య



పవన్ కల్యాణ్ (ఫైల్‌ఫోటో)

మాచర్లటౌన్, జూలై 20: కడుపునొప్పి తాళలేక ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. అనంతపురం జిల్లా, పుట్లూరు మండలం, చాలవేముల గ్రామానికి చెందిన దొడ్డి పవన్ కల్యాణ్ (24) మాచర్ల మండలంలోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ట్రిపుల్ ఈ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. పట్టణంలోని ఆర్‌సీఎం స్కూల్ సమీపంలో ఓ గృహంలో అద్దెకు ఉంటున్నాడు. పవన్ కల్యాణ్ తమ్ముడు రాజేంద్ర అదే ఇంజనీరింగ్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతూ కళాశాల హాస్టల్‌లో ఉంటున్నాడు. రాత్రి సమయంలో మాచర్ల పట్టణానికి వచ్చిన రాజేంద్ర తన అన్న పవన్‌కల్యాణ్‌కు ఫోన్ చేసినప్పటికీ స్పందించలేదు. దీంతో పవన్‌కల్యాణ్ అద్దెకు ఉంటున్న ఇంటి వద్దకు చేరుకొని తలుపు తీసిచూడగా పవన్ కల్యాణ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని విగతజీవిగా ఉండడాన్ని గుర్తించాడు. ఈ మేరకు తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం అందించాడు. పట్టణ పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుని తండ్రి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	119, 127,138
చికెన్ విత్ స్కిన్	226.00
చికెన్ స్కిన్ లెస్	236.00

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

నేడు మంగళగిరికి సీఎం చంద్రబాబు

● సీకే కన్వెన్షన్‌లో జరిగే గురుపౌర్ణమి కార్యక్రమానికి హాజరు

గుంటూరు, జూలై 20 (ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదివారం మంగళగిరికి రానున్నారు. ఆయన ఉదయం 10.45 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరి రోడ్డు మార్గాన 11 గంటలకు మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకొంటారు. గురుపౌర్ణమి మహోత్సవంలో పాల్గొన్న అనంతరం 11.40కి తిరుగు ప్రయాణమై 11.55కి తన నివాసానికి చేరుకొంటారు. తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా కలెక్టర్, ఎస్పీలకు సీఎం కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయి.

సీఎం ప్రజాదర్బార్‌కు కట్టుదిట్టమైన భద్రత

● తీసుకోవాల్సిన చర్యలపై ఐజీ, ఎస్పీ సమీక్ష

గుంటూరు, జూలై 20 : సీఎం చంద్రబాబు ప్రతి శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించే ప్రజాదర్బార్‌కు కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తున్నట్లు రేంజ్ ఐజీ ఎస్ఎస్ త్రిపాఠి స్పష్టం చేసారు. ఈ మేరకు శనివారం ఆయన ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్‌తో కలసి సీఎం భద్రతపై తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో తీసుకోవాల్సిన భద్రతకు సంబందించిన ఏర్పాట్లను ఐజీ, ఎస్పీ స్వయంగా పరిశీలించి అధికారులు, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని బారికేడ్స్ ఏర్పాటు చేసినట్లు ఐజీ త్రిపాఠి తెలిపారు.



పార్టీ కార్యాలయంలో భద్రతపై సమీక్షిస్తున్న రేంజ్ ఐజీ త్రిపాఠి, ఎస్పీ సతీష్‌కుమార్

చిప్స్ కళాశాలలకు ఐఎస్‌వో సర్టిఫికెట్



సర్టిఫికెట్ అందుకుంటున్న ప్రిన్సిపల్ సూర్యదేవర విద్యాధర

గుంటూరు(విద్య), జూలై 20 : స్థానిక చౌడవరంలోని చేబ్రోలు హనుమయ్య ఫార్మాస్యూటికల్ సైన్సెస్(చిప్స్) కళాశాలకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ (ఐఎస్‌వో) సర్టిఫికేషన్ వచ్చిందని ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యలో నాణ్యత విలువలను పాటిస్తున్నందుకుగాను ఐఎస్‌వో 21001:2018 ఎడ్యుకేషనల్ ఆర్గనైజేషన్ మేనేజ్‌మెంట్ సిస్టం ధ్రువీకరణ పత్రం అందజేయడం జరిగిందని, మరొక రెండు విభాగాలలో కూడా ఈ ఆడిట్ నిర్వహించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నందుకు ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ సిస్టం విభాగంలో ఐఎస్‌వో 14001: 2015 సర్టిఫికెట్, ఎనర్జీ మేనేజ్‌మెంట్ అనేది వినియోగాన్ని ఆదా చేయడానికి, శక్తి ఖర్చులను తగ్గించడానికి శక్తి వినియోగం క్రియాశీల, క్రమబద్ధమైన పద్ధతులను పాటిస్తున్నందుకు ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ విభాగంలో ఐఎస్‌వో 50001:2018 సర్టిఫికెట్ అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, సెక్రటరీ కరస్పాండెంట్ సిఎన్ శ్రీనివాస్, కోశాధికారి రాయపాటి గోపాలకృష్ణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

కలెక్టరేట్‌ని పరిశుభ్రంగా ఉంచాలి : కలెక్టర్

గుంటూరు, జూలై 20 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లోని అన్ని విభాగాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని పలు విభాగాలను శనివారం మధ్యాహ్నం ఆమె తనిఖీ చేశారు. ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్లు, ఇన్‌వర్డ్, అవుట్ వర్డ్ రిజిస్టర్లను ఎలా నిర్వహిస్తున్నారో పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి కంప్యూటర్స్, ప్రింటర్స్ జిరాక్స్ మిషన్లు పని చేస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం రూఫ్‌కు సంబంధించి ఏమైనా ఇబ్బందులు వున్నాయా అని ప్రశ్నించారు. సిబ్బందిలో స్త్రీలు, పురుషులకు వేర్వేరుగా ఏర్పాటు చేసిన టాయిలెట్స్ పరిశీలించి మరింత పరిశుభ్రంగా వుండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజాని ఆదేశించారు. కలెక్టరేట్‌పై భాగంలోని జాయింట్ కలెక్టర్, డీఆర్‌ఓ ఛాంబర్లను కూడా పరిశీలించారు. ఎస్‌ఐసి, ఏపీ స్వాన్ విభాగాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్‌లోని రికార్డ్ రూమ్‌ను పరిశీలించారు. రికార్డు రూమ్‌కు ఎదురుగా వున్న కారిడార్‌లోని పనికి రాని ఫర్నీచర్‌ను తొలగించాల్సిందిగా డీఆర్వోకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఆర్వో పెద్ది రోజా, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారి, డిఎస్‌ఓ కోమలి పద్మ, కలక్టరేట్ ఏఓ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో వివిధ విభాగాలను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు పరిష్కారించాలి : ఏపీటీఎఫ్

గుంటూరు(విద్య), జూలై 20 : జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నమోదు ఎక్కువ ఉందని, ఈ నేపథ్యంలో బోధనా సిబ్బంది అవసరమైన చోట తాత్కాలిక సర్దుబాటు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టిబోయిన నరసింహారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం డీఈవో శైలజకు వినతి పత్రం అందజేశారు. ప్రవీణ్ ప్రకాష్ పర్యటన సందర్భంగా సంజాయిషీ పత్రాలు అందుకున్న ఉపాధ్యాయులకు తదుపరి చర్యలను రద్దు చేయాలని కోరారు. స్కూల్ అసిస్టెంట్‌లకు ప్రొబిషన్ డిక్లరేషన్ చేయాలని, కొత్తగా పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంను వెంటనే అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం రాష్ట్ర కార్యదర్శి మేకల సుబ్బారావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు వెలాంగణిరాజు, కట్టిబోయిన నరసింహారావు, జిల్లా సహాధ్యక్షులు ఓగిబోయిన నాగార్జున, నగర అధ్యక్షులు ఎం.బాస్కరరావు, నగర ప్రధాన కార్యదర్శి కె.గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గురువు ఎక్కిరాల కృష్ణమాచార్యులు

● ప్రవచన కర్త మల్లాది కైలాష్‌నాథ్

గుంటూరు(విద్య), జూలై 20 : ప్రపంచ టీచర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్యులు నేటి తరానికి ఆదర్శ గురువని సుప్రసిద్ధ ప్రవచన కర్త మల్లాది కైలాసనాథ్ అన్నారు. స్థానిక మార్కెట్ కూడలి లోని హిందూ కళాశాలలో గురుపూర్ణిమ సందర్భంగా ఎక్కిరాల కృష్ణమూర్తి జీవిత విశేషాలు అనే అంశంపై శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ పీఎం ప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మల్లాది కైలాసనాథ్ మాట్లాడుతూ ఎక్కిరాల కృష్ణమాచార్యులు హిందూ కళాశాలలో చదివి, అక్కడే తెలుగు అధ్యాపకుడిగా పని చేసారని, ఆధ్యాత్మిక రంగాన ఎంతో ఎత్తుకెదిగారన్నారు. ప్రవచనం, రచన, జ్యోతిషం, సామాజికసేవ తదితర రంగాలలో ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తి పొందారన్నారు. మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ఎక్కిరాల వారితో తమకున్న అనుబంధాన్ని, ఆయన జీవిత విశేషాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి, పూర్వ కార్యదర్శి ఎంవీఆర్కే ముత్యాలు, వైస్ ప్రిన్సిపాల్ కేవీఎస్ దుర్గాప్రసాద్, డాక్టర్ కె.కాళిదాసు, తెలుగు విభాగాధిపతి డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జునరావు, అధ్యాపకురాలు ఆలూరి నటరాజ కుమారి తదితరులు ప్రసంగించారు.

ఎన్‌సీఆర్‌టీ సిలబస్‌పై సమగ్ర చర్చ జరపాలి : యూటీఎఫ్

గుంటూరు(విద్య), జూలై 20 : జాతీయస్థాయిలో ఎన్‌సీఆర్‌టీ ద్వారా రూపొందించిన సిలబస్‌పై సమగ్ర చర్చ జరపాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో శనివారం కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఆ ప్రాంతంలో ఉన్న ప్రకృతి వనరులను ఉపయోగించుకొని సుఖవంతమైన జీవనం పొందే పౌరులను తయారు చేయడం విద్య లక్ష్యం అని తెలిపారు. ఈ లక్ష్య సాధన కోసం ప్రతి రాష్ట్రంలో ఎస్‌ఈఆర్‌టీ స్థాపించారని చెప్పారు. దీని ద్వారానే స్థానిక చరిత్ర, భౌగోళిక పరిస్థితులు, స్థానిక వనరులు, శీతోష్ణ స్థితి, వ్యవసాయం... వీటిపై విద్యార్థులకు ఒక సమగ్ర అవగాహన పెంపొందించే విధంగా పాఠ్యాంశాలను రూపొందించేవారని తెలిపారు. ఇందుకు భిన్నంగా రూపొందుతున్న సిలబస్‌పై చర్చ జరగాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ ఎం.హనుమంతరావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్, సహాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు గోవిందు, ప్రేమ్ కుమార్, కోటిరెడ్డి పాల్గొన్నారు

ఒక్క రోజులోనే అద్భుతాలు జరగవు

● ఆరు నెలలైనా సమయం ఇవ్వండి

● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



మాట్లాడుతున్న పెమ్మసాని, పక్కన కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్యేలు

గుంటూరు(తూర్పు), జూలై 20 : అభివృద్ధి ఒక రోజులో జరగదని, కనీసం ఆరు నెలలైనా సమయం పడుతుందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం పలు శాఖలపై జరిగిన సమీక్ష అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు అదే మాట చెప్పానని, ఇప్పుడు కూడా అదే చెబుతున్నానని రాత్రికి రాత్రే అద్భుతాలు జరగవని స్పష్టం చేశారు. జీజీహెచ్‌లో నెలకొన్న సమస్యలతోపాటు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఆర్వోబీ, ఆర్‌యూబీ నిర్మాణ పనులను చర్చించామని అన్నారు. నందివెలుగు రోడ్డు ఆర్వోబీ నిర్మాణ పనులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల మేరకు నిర్మాణాలు పూర్తి అయ్యాయని, రాష్ట్ర ప్రభుత్వ నిధులకు సంబంధించిన పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వంకు ఉన్న వెసులబాటు మేరకు కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపు జరుగుతుందని భావిస్తున్నామన్నారు. తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ సంజీవయ్యనగర్, సీతానగరం, నెహ్రూనగర్, శ్యామలానగర్‌తో సహా శంకర్ విలాస్ ఆర్వోబీల నిర్మాణానికి సంబంధించి డీపీఆర్‌లు సిద్ధం చేయటం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

నిబంధనల మేరకే భవన నిర్మాణాలు జరగాలి : కమిషనర్



బిల్డింగ్ కొలతలను పరిశీలిస్తున్న కమిషనర్ కీర్తి చేకూరి

గుంటూరు(కార్పొరేషన్), జూలై 20 : నగరంలో బహుళ అంతస్తు నిర్మాణాలు నిర్దేశిత నిబంధనల మేరకు మాత్రమే నిర్మాణం చేసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేసిన భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసి) కోసం సిఫార్స్ చేసిన టీపీఎస్, సంబంధిత వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులకు చార్జెస్ ఫ్రేం చేయాలని సిటి ప్లానర్‌ని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. కమిషనర్ బృందావన్ గార్డెన్స్ 7వ లైన్‌లో ఆక్యుపెన్సి సర్టిఫికెట్‌కి దరఖాస్తు చేసుకున్న భవనాన్ని శనివారం పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఫైల్ పెట్టిన అధికారులపై చర్యలు తీసుకుంటూ ఆదేశాలు జారీ చేశారు.

కమిషనర్ మాట్లాడుతూ బృందావన్ గార్డెన్స్ 7వ లైన్‌లో ఓసి కోసం దరఖాస్తు చేసుకున్న బహుళ అంతస్తు భవనం నిర్దేశిత నిబంధనలకు 18 శాతం అతిక్రమించి నిర్మాణం జరిగిందని, అటువంటి భవనానికి ఓసీ కోసం తమకు ఫైల్ పంపిన సంబంధిత టీపీఎస్ రిజ్వానా, 117 వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి తనూజలకు చార్జెస్ ఫ్రేం చేయాలని సిటీ ప్లానర్‌ని ఆదేశించారు. నగరంలో నగర పాలక సంస్థ నుంచి అనుమతి పొందిన ప్లాన్‌కి భిన్నంగా, రెసిడెన్షియల్‌కు అనుమతి తీసుకొని కమర్షియల్‌గా వినియోగిస్తున్న పలు భవనాలపై ఫిర్యాదులు అందాయని, నిబంధనలు అతిక్రమించిన భవనాలకు నామమాత్రపు నోటీసులు ఇచ్చిన అధికారులపై కూడా ఫిర్యాదులు అందాయని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన భవనాలను ఆకస్మిక తనిఖీలు చేస్తామని తెలిపారు.

ఎల్‌టీపీలు నూతనంగా బహుళ అంతస్తు భవనాలకు అనుమతుల కోసం ఆన్‌లైన్ ద్వారా డీపీఎంఎస్‌లో తప్పనిసరిగా నిర్దేశిత ధ్రువ పత్రాలు, నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తు చేయాలని, లేకుంటే తదుపరి అనుమతుల జారీ నిలిపివేయడం జరుగుతుందన్నారు. సెట్ బ్యాక్ పోర్షన్‌లో, రోడ్ వైడెనింగ్ పోర్షన్‌లో ఎటువంటి నిర్మాణం చేసినా, నిర్ణీత ఎత్తు మించినా కూడా ఆక్యుపెన్సీ ఇవ్వడం జరగదన్నారు. పర్యటనలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, అసిస్టెంట్ సిటి ప్లానర్ మురళి, టీపీఎస్ రిజ్వాన, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

వీధి కుక్కల నివారణకు శాశ్వత కార్యాచరణ ప్రణాళిక

దీర్ఘకాలంగా కార్పొరేషన్‌పరిధిలో వీధి కుక్కల వలన ఎదురవుతున్న సమస్యల పరిష్కారంలో భాగంగా వీధి కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, యాంటి రేబిస్ టీకాలు చేయుటకు శాశ్వత కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని, ప్రజలు, జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సహకరించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో కోరారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో సుమారు 35 వేల వీధి కుక్కలు ఉన్నాయని, వాటిలో ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రస్తుతం 30 నుంచి 35 వరకు ఆపరేషన్లు జరుగుతున్నాయని, వాటిని రోజుకి 50 వరకు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జీఎంసీ అధికారుల కమిటి పర్యవేక్షణలో నిర్దేశిత నిబంధనల మేరకు స్థానిక ఏటుకూరు రోడ్‌లోని ఏబిసి సెంటర్‌లో నిపుణులైన పశువైద్యులచే వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించి, అనంతరం వాటికి తగు వైద్యం, ఆహారం అందించి కోలుకున్న 4 రోజుల పిదప ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మళ్లీ యధా స్థానంలో విడిచి పెట్టడం జరుగుతుందన్నారు. జూన్ 13 నుంచి మొదలైన ఏబీసీ కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 674 కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయడం జరిగిందని తెలిపారు. నగరంలో ర్యాబీస్ లక్షణాలతో వీధి కుక్కలను గుర్తిస్తే నగరపాలక సంస్థ కాల్ సెంటర్ 0863-2345103కి కాల్ చేసి వివరాలు అందిస్తే, ప్రాధాన్యత క్రమంలో వీధి కుక్కలను పట్టుకొని యాంటి ర్యాబీస్ వ్యాక్సిన్, ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

డబ్బు ఆశ చూపి కిడ్నీ కాజేసిన కేసులో మరొకరు అరెస్టు

● మిగిలిన వారి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు



వివరాలు వెల్లడిస్తున్న వెస్ట్ డీఎస్పీ మహేష్, పక్కన సీఐ మధుసూదనరావు, వెనుక నిందితుడు వెంకటేశ్వరరావు

గుంటూరు, జూలై 20 : డబ్బు ఆశ చూపి కిడ్నీ కాజేసిన కేసులో మరొకరిని నగరంపాలెం పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం విజయవాడ పరిధిలోని గన్నవరం వీఎన్ పురం కాలనీలో ఉంటున్న గూడూరు మండలం తరగటూరుకు చెందిన సమ్మెట వెంకటేశ్వరరావు అలియాస్ వెంకట్‌ను అరెస్టు చేసినట్లు వెస్ట్ డీఎస్పీ మహేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడిని మీడియా ఎదుట హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. డీఎస్పీ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. క్రోసూరు మండలం గరికపాడు గ్రామానికి చెందిన గార్లపాటి మధుబాబు గతంలో భార్యాపిల్లలతో ఫిరంగిపురంలో కొంతకాలం నివాసం ఉన్నారు. ప్రస్తుతం గుంటూరులోని చుట్టుగుంట సమీపంలో వరుసకు అక్క ఇంట్లో నివాసం ఉంటూ ఫ్యాన్సీ కూరగాయలు షాపు వంటి చిన్న వ్యాపారాలు చేసి ఆర్థికంగా నష్టపోయి రూ.8 లక్షల వరకు అప్పుల పాలయ్యాడు. అప్పులు తీర్చలేక దిక్కుతోచని పరిస్థితుల్లో మధుబాబు తన ఫేస్‌బుక్ అకౌంటు నుంచి ఆన్‌లైన్‌లో చూస్తూ ఉండగా అక్కడ ఆలిండియా కిడ్నీ డోనర్స్ గ్రూపులో కిడ్నీ డొనేట్ కావలెను అనే ఆప్షన్ చూసి, ఆ కిడ్నీ అవసరమైన వ్యక్తికి తన కిడ్నీ ఇస్తే డబ్బులు వస్తాయనే ఆశతో పాటు తన అప్పులు కూడా తీరుతాయని ఆలోచనతో ఆ పేజీలో మధుబాబు తాను ఓ పాజిటివ్ అని, తన భార్య బీ పాజిటివ్ అనీ, కిడ్నీ డొనేషన్‌కు కుటుంబం అనుమతించిందని, దయచేసి సంప్రదించాలని మెసేజ్‌పెట్టాడు. ఆ తరువాత అదే రోజు ఒక ఫేస్ బుక్ మెసెంజర్ సోను కింగ్ అను ఐ.డి ద్వారా మధుబాబుకు ఫోను చేసి గతంలో తాను కూడా కిడ్నీ దానం చేసానని, అనారోగ్య సమస్యలు గానీ, ఇతర సమస్యలు ఏమీ ఉండవని, కిడ్నీ దానం చేస్తే డబ్బు వస్తుందని ఆశ కల్పించాడు. మధ్యవర్తి నిమ్మకాయల సుబ్రహ్మణ్యంను పరిచయం చేయగా మధుబాబును విజయవాడకి రమ్మని చెప్పాడు. దీంతో మధుబాబు అక్కడకు వెళ్ళగా అక్కడ కిడ్నీ పేషెంటుకి సంబంధించిన బంధువులు, ఏజెంట్ సమ్మెట వెంకటేశ్వరరావు పరిచయమయ్యారు. కిడ్నీ డొనేట్ చేస్తే రూ.30 లక్షలు ఇస్తామని నమ్మబలికి, మధుబాబుకు సంబందించిన నకిలీ డాక్యుమెంట్లను వెంకటేశ్వరరావు తయారు చేయించాడు. వెంకటేశ్వరరావు డోనర్‌కు కిడ్నీ అవసరమైన బాధితునికి మధ్యవర్తిత్వం చేసి సంబంధిత పత్రాలను సృష్టించి, చట్ట రీత్యా నేరం అని తెలిసినా కేవలం డబ్బు, కమిషన్ కోసం ఈ కిడ్నీ మార్పిడిని ప్రోత్సహించాడు. ఈ క్రమంలో గత నెల 15న డాక్టర్ మధుబాబుకు ఆపరేషన్ చేసి కుడి కిడ్నీ తీసి కేతినేని వెంకటస్వామి అనే వ్యక్తికి మార్పిడి చేశారు. ఈ కేసులో వెంకటేశ్వరరావుకు కిడ్నీ రిసివర్ నుంచి దాదాపు 2 లక్షల వరకు కమిషన్ అందిందని డీఎస్పీ మహేష్ తెలిపారు. ఇతను గతంలో ఇదే కేసులో నిందితుడైన భాషా అనే వ్యక్తి కిడ్నీ మార్పిడిలోనూ సహకరించాడని విచారణలో రుజువైందన్నారు. కాగా ఈ కేసులో ఇప్పటికే సయ్యద్ యూసఫ్ సోను అలియాస్ బాషా, నిమ్మకాయల సుబ్రహ్మణ్యం అనే ఇద్దరిని అరెస్టు చేయగా తాజాగా సమ్మెట వెంకటేశ్వరరావును అరెస్టు చేసారు. ఈ కేసులో మిగిలిన నిందితులను త్వరలోనే అరెస్ట్ చేయనున్నట్లు డిఎస్పీ మహేష్ తెలిపారు.

వేడుకగా సాయినాథుని గ్రామోత్సవం

గుంటూరు(తూర్పు), జూలై 20 : స్థానిక విద్యానగర్ 3వ లైన్లోని శ్రీ సాయినాధ సన్నిదానంలో గురుపౌర్ణమి మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. వారం రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయినాధునికి పూల సేవ, సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. కోలాట భజనలు, సాయి సంకీర్తనలతో గ్రామోత్సవం వేడుకగా సాగింది. ఆదివారం ఉదయం ఆరు గంటలకు విశేష దర్శనం, 11 గంటలకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలను సన్నిధానం గౌరవ అధ్యక్షుడు యడ్లపాటి ఆశోక్‌కుమార్, సభ్యులు వడ్లమూడి శివరామకృష్ణయ్య తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం

గుంటూరు(తూర్పు), జూలై 20: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో భారతీధార్మిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో శనివారం ఆషాఢమాస పౌర్ణమి సందర్భంగా విశ్వశాంతిని కాంక్షిస్తూ చండీహోమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతులచే 9మంది వేదపండితుల నిర్వహణలో గణపతికి, శివలింగానికి, నవగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు, లక్ష్మీగణపతి, చండీ, రుద్ర హోమాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు. ఆలయ అధ్యక్షుడు మస్తానయ్య, కార్యదర్శి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

గురువుల్ని గౌరవించడం భారతీయ సంస్కృతి


గుంటూరు(విద్య), జూలై 20 : గురువుల్ని గౌరవించడం భారతీయ సంస్కృతిలో భాగమని హిందూ మేనేజమెంట్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.వెంకటరమణ అన్నారు. కలెక్టరేట్ బంగ్లా రోడ్డులోని పాఠశాలలో శనివారం నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు సంస్కృతి, సంప్రదాయాల్ని గౌరవించాలని కోరారు. భారతదేశ సంస్కృతిలో గురువుల్ని గౌరవించడం ఒక సంప్రదాయంగా వస్తుందన్నారు. భారతీయ విద్యాభవన్ అధ్యక్షుడు పి.రామచంద్రరాజు, ప్రిన్సిపల్ ఎన్.హేమాంబ, సీహెచ్ కృష్ణ, ఉషశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

గుంటూరు, జూలై 20 : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కాకాని రోడ్డులోని బెస్ట్ ప్రైస్ వద్ద విద్యుత్ స్తంభానికి తగిలి ఆవు మృతి చెందింది. వర్షాలు కురుస్తున్నప్పటికీ అధికారులు కనీస జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంతో గోవు విద్యుత్‌షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయింది.

జీఎంసీ చరిత్రలో బ్లాక్ డే

● నల్ల చొక్కాతో ప్రెస్‌మీట్ పెట్టిన తెలిపిన మేయర్ మనోహర్ నాయుడు



మాట్లాడుతున్న మేయర్ మనోహర్ నాయుడు

గుంటూరు(కార్పొరేషన్), జూలై 20 : నగరపాలక సంస్థ చరిత్రలో జూలై 20వ తేదీ బ్లాక్ డే గా నిలిచిపోతుందని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. గుంటూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యంపై మేయర్ ఛాంబర్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మేయర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ సాధారణ సమావేశం ఈనెల 20న నిర్వహించాలని 8వ తేదీన నిర్వహించిన పత్రిక సమావేశంలో తెలియజేసి, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. మున్సిపల్ యాక్ట్ ప్రకారం కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని మేయర్ నిర్ణయిస్తే దాని ప్రకారం అధికారులు కౌన్సిల్ సభ్యులకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీ లకు, ఎంపీలకు సమాచారం పంపాలన్నారు. కానీ 20వ తేదీ వరకు కూడా సమావేశానికి సంబంధించి ఎటువంటి సమాచారం సభ్యులకు పంపలేదన్నారు. అధికారులు చేసిన తప్పిదానికి జూలై 20వ తేదీని బ్లాక్ డే గా పరిగణించి నల్లచొక్కతో మీడియా సమావేశం నిర్వహించి నిరసన వ్యక్తం చేస్తున్నానన్నారు. దీనిపై ప్రభుత్వ పెద్దలకు వివరించి, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే నగర పాలక సంస్థ అధికారుల వ్యవహార శైలి పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు.

ప్రభుత్వ బాలికల కళాశాలలో చెస్ దినోత్సవం

గుంటూరు(విద్య),జూలై 20: స్థానిక సాంబశివపేటలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ చెస్ దినోత్సవం నిర్వహించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, గుంటూరు వారి ఆధ్వర్యంలో చెస్ పోటీలు నిర్వహించి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన విద్యార్థినులకు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, విశిష్ట అతిథిగా మురళీకృష్ణ, మానవతా సంస్థ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీనివాసరావు, కార్యదర్శి సతీష్ బాబు, ట్రెజరర్ టీవీ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

అబద్దాలు మాట్లాడటంలో జగన్ ఆస్కార్ అవార్డు గ్రహీత : కనపర్తి



సమావేశంలో మాట్లాడుతున్న కనపర్తి శ్రీనివాసరావు

గుంటూరు , జూలై 20(ఆంధ్రజ్యోతి): వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి నిజాలు చాల పొదుపుగా మాట్లాడతాడని, ఆయన కేవలం అన్నం తినటానికి, అబద్దాలు మాట్లాడటానికి మాత్రమే నోరు తెరుస్తాడని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినుకొండలో వ్యక్తిగత కారణాలతో హత్య జరిగితే రాష్ట్రపతి పాలన విధించాలని మాట్లాడటం సిగ్గు చేటన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడే ఈ హత్యకు కారణమని అన్నారు. సమస్యలను చెప్పుకోవటానికి వచ్చిన సొంత పార్టీ రైతులను సైతం చెప్పుతో కొట్టి, నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి వేధించిన నీచుడు బొల్లా అని మండి పడ్డారు. ప్రతిపక్షనేతగా చంద్రబాబు మొదటిసారి రాజధాని ప్రాంతంలో పర్యటిస్తే డీజీపీ అండతో చెప్పులు, రాళ్లు విసిరి అవమానపరిచిన వైసీపీ రౌడీలు, నేడు చంద్రబాబు తలుచుకుంటే జగన్ ఇంటి నుంచి కాలు బయటపెట్టేవాడా అని కనపర్తి ప్రశ్నించారు. చంద్రబాబు విలువలకు, జగన్ సైకోయిజానికి తేడా ఇదేనని ప్రజలు గమనించాలని కోరారు. ఈవీఎంని పగలకొడితే తప్పేంటని మాట్లాడిన సైకో సామ్రాట్ జగన్ రెడ్డి మాటలను చూసి ప్రజలు ఛీదరించుకున్నారని అన్నారు. పల్నాడుకి చెందిన టీడీపీ క్రియాశీలక కార్యకర్తలు, దళిత యువకుడు దోమతోటి విక్రం, బలహీన వర్గాలకు చెందిన తోట చంద్రయ్య, జల్లయ్య యాదవ్ తదితరులను వైసీపీ నేతలు నరికి చంపినప్పుడు జగన్ ఎక్కడ నిద్రపోతున్నాడని ప్రశ్నించారు. జగన్ ఏలుబడిలో సొంత చెల్లెళ్లు మాట్లాడుతూ 'మా ప్రాణాలకు రక్షణ లేదు, మాకు రక్షణ కల్పించండి మహా ప్రభో' అంటూ న్యాయస్థానాల చుట్టూ తిరగటం ప్రజలు మర్చిపోలేదన్నారు. చంద్రబాబు ఇంటిపైన, దేవాలయం లాంటి రాష్ట్ర కార్యాలయంపైనా వైసీపీ గూండాలు దాడులకు పాల్పడినప్పుడు జగన్ ఏ ప్యాలెస్‌లో పడుకొని నిద్రపోతున్నాడని ప్రశ్నించారు. జగన్‌ను రాజకీయాల నుంచి తరిమి కొడితే తప్ప రాష్ట్రం బాగుపడదని కనపర్తి అన్నారు.

విజయసాయిరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలి

● ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముడవత్ శ్రీను నాయక్

గుంటూరు, జూలై 20(ఆంధ్రజ్యోతి): అడ్డగోలు అవినీతికి, భూ దందాలకి గిరిజన మహిళను బలిచేసిన విజయసాయిరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముడవత్ శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజ్యసభ సభ్యుడిగా ఉంటూ ఒక గిరిజన మహిళ శాంతితో ప్రవర్తించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. పచ్చని సంసారంలో చిచ్చులు పెడుతూ రాజ్యసభ గౌరవాన్ని కించపరిచేలా విజయసాయిరెడ్డి ప్రవర్తించాడని ఆయన ఆరోపించారు. బడుగు, బలహీన వర్గాలపై వైసీపీ పార్టీకి ఎప్పుడూ చిన్న చూపేనని ఆవేదన వ్యక్తం చేసారు. విజయసాయిరెడ్డి ధన దాహానికి శాంతి తన శాఖపరమైన అవినీతికి పాల్పడేలా అక్రమ లీజులు, పెద్ద ఎత్తున పనులు పైరవీలు చేసేలా సాయిరెడ్డి ప్రోత్సహించడం దుర్మార్గమని అన్నారు. వైసీపీ పాలనలో గిరిజన హక్కులను కాలరాసి, వారి అభివృద్ధిని నిర్వీర్యం చేసి దాడులకు జగన్‌రెడ్డి పాల్పడ్డారన్నారు. అందుకే ఆయనకు గిరిజనులు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా బుద్ధి చెప్పి పక్కన పెట్టారన్నారు. ఈ సమావేశంలో గుంటూరు తూర్పు ఎస్టీ సెల్ అధ్యక్షుడు చినుకూరి రవి, గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బత్తుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

శవాలు లేనిదే రాజకీయాలు చేయలేని జగన్

● టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు

గుంటూరు, జూలై 20(ఆంధ్రజ్యోతి): అబ్దుల్ సలాం కుటుంబ సామూహిక ఆత్మహత్యలకు కారణమైన జగన్‌రెడ్డి, రషీద్ హత్యను రాజకీయంగా వాడుకోవాలనుకోవడం చూస్తే జగన్ శవాలు లేనిదే రాజకీయాలు చేయలేడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు శనివారం ఒక ప్రకటన పేర్కొన్నారు. రషీద్ దారుణ హత్య వెనుక బొల్లా బ్రహ్మనాయుడుతో జగన్ కుట్ర ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేయాలన్నారు. కుటుంబ హత్యలు, ముఠా హత్యలు, హత్యా రాజకీయాలు జగన్‌కి అన్న పానీయాల లాంటివని, అవి లేనిదే జగన్ బతకలేడని, రాజకీయాలు చేయలేడని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రిగా జగన్ ఐదేళ్ల పాలనలో తాడేపల్లిలో మంచం కూడా దిగనోడు, ఈరోజు పదవి పోయేసరికి రాష్ట్రపతి, ఢిల్లీ అంటూ శవ రాజకీయాలకు తెర తీస్తున్నాడన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ హత్యా రాజకీయాలు చూసి ఏనాడో తరిమేశారన్నారు. జగన్‌కి ఢిల్లీపోతే అవమానాలు తప్ప ఒరిగేదేమీ లేదన్నారు.

పాఠశాలల ఆవరణలో వర్షపునీరు ఉండకుండా చూడాలి : ఆర్జేడీ

గుంటూరు(విద్య), జూలై 20 : నగర పాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణల్లో వర్షపునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, మలేరియా, డెంగీ వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పాఠశాల విద్య సంయుక్త సంచాలకులు(ఆర్‌జెడి) లింగేశ్వరరెడ్డి సూచించారు. పరీక్ష భవన్‌లో శనివారం పాఠశాలల యాజమాన్యాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని, పాఠశాల ప్రాంగణం, పరిసర ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వ వుండకుండా చూసుకోవాలని సూచించారు. డీఈవో పి.శైలజ మాట్లాడుతూ విద్యార్థులు భోజనం చేసే ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌సిడి శ్రావణ్‌బాబు, జిల్లా మలేరియా అధికారి, సుబ్బరాయణం, ఉప విద్యాశాఖాధికారి, పి.వెంకటేశ్వరరావు, ప్రైవేటు పాఠశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నగర రేషన్ డీలర్ల సంఘం కమిటీ రద్దు

● అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రసాదరావు

గుంటూరు, జూలై 20 (ఆంధ్రజ్యోతి): సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న నగర రేషన్ డీలర్ల సంఘం కమిటీని రద్దు చేసినట్లు గుంటూరు జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు వైఏబీ ప్రసాదరావు, ముఖ్యసలహాదారు దాసరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మెజార్టీ సభ్యుల ఏకాభిప్రాయంతో త్వరలో కొత్త కమిటీని నియమిస్తామని చెప్పారు. రేషన్ మాఫియా ప్రోత్సలంతో ఏర్పాటు అవుతున్న సంఘాలను విశ్వసించొద్దని వారు విజ్ఞప్తి చేశారు.

ఆకట్టుకున్న వీణా కచేరి

గుంటూరు(తూర్పు), జూలై 20 : స్థానిక బృందావన్ గార్డెన్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం పద్మావతి కళ్యాణ వేదికపై శనివారం డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ ప్రభుత్వ సంగీతం నృత్య పాఠశాల ఆధ్వర్యంలో వీణా కచేరి జరిగింది. తొలుత ఆలయ అధ్యక్షులు సీహెచ్ మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, సంస్థ వారు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కందాల శ్రీనివాస గోవింద రాజన్ వీణపై పలువురు వాగ్గేయకారుల కీర్తనలను వీణపై పలికించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. మృదంగంపై కే.సద్గురు చరణ్, ఘటంపై మార్టూరు హరిబాబు వాయిద్య సహకారం అందించారు.

బ్యాంకు సిబ్బంది పేరుతో ఇల్లు స్వాధీనం చేసుకునేందుకు దౌర్జన్యం

గుంటూరు, జూలై 20 : బ్యాంకులో రుణం తీసుకొని తిరిగి చెల్లించని కారణంగా ఇంటిని స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతో బ్యాంకు సిబ్బంది, మరికొందరు వచ్చి చేసిన దౌర్జన్యంపై పట్టాభిపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తారకరామనగర్‌కు చెందిన విజయకుమార్ అనే వ్యక్తి మారుతినగర్‌లో ఓ ఇల్లు కొనుగోలు చేశారు. అయితే అప్పటికే ఆ ఇంటి యజమాని దానిని బ్యాంకులో తనఖా పెట్టి రుణం తీసుకున్నాడు. ఆ రుణం తాలూకు డబ్బు చెల్లించకపోవడంతో బ్యాంకు సిబ్బంది ఇంటిని స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతో మరికొందరితో వచ్చి దౌర్జన్యానికి దిగారు. కనీసం ఆర్డర్ కాపీ కూడా చూపకుండా ఇంటి తాళాలు పగలగొట్టడంతో బాధితుడు విజయకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నరకాసుర వధకై సమరం

నాని కథానాయకుడిగా వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'సరిపోదా శనివారం'. డి.వి.వి దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. సాయికుమార్, ఎస్‌జే సూర్య ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. శనివారం సూర్య పుట్టిన రోజు. ఈ సందర్భంగా చిత్రబృందం ఆయన పాత్రను పరిచయం చేస్తూ ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. పోలీసాఫీసర్‌గా ఆయన క్రౌర్యాన్ని పలికించిన తీరు ఆకట్టుకుంది. సూర్య పాత్రను నరకాసురుడితో పోల్చుతూ, అతన్ని ఎదుర్కోవడానికి వస్తున్న హీరో హీరోయిన్ల పాత్రలను శ్రీకృష్ణుడు, సత్యభామతో పోల్చిచూపడం ఆసక్తిని పెంచింది. ఆగస్టు 29న ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. సంగీతం: జేక్స్ బిజోయ్, సినిమాటోగ్రఫీ: మురళీ జీ, ఎడిటర్: కార్తీక్ శ్రీనివాస్

మాస్టర్స్ పట్టా అందుకున్న అనా కొణిదెల

స్నాతకోత్సవానికి హాజరైన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సతీమణి అనా కొణిదెల సింగపూర్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ డిగ్రీ పొందారు. ఆమెకు ఇది రెండో మాస్టర్స్ డిగ్రీ. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్‌లో శనివారం వైభవంగా జరిగిన స్నాతకోత్సవంలో ఆమె పట్టా స్వీకరించారు. ఆగ్నేయాసియా దేశాల కళలు, సామాజిక విజ్ఞానంలో ఆమె ఈ మాస్టర్స్ చేశారు. స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు భార్యతో కలిసి వెళ్లిన పవన్.. మాస్టర్స్ పట్టా పొందిన సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. అనా కొణిదెల రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ యూనివర్సిటీలో చదివారు. అక్కడ ఓరియంటల్ స్టడీస్‌లో హానర్స్ పట్టా పొందారు. ఆసియా దేశాల చరిత్ర, భాషలు, జీవన విధానంపై అధ్యయనానికి తొలుత డిగ్రీ పొందారు. ఆ అధ్యయనంలో థాయిలాండ్ చరిత్ర ఒక ప్రత్యేక సబ్జెక్ట్‌గా ఉంది. సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ యూనివర్సిటీలో ఉండగానే ఆమె మూడు భాషలు కూడా నేర్చుకున్నారు. ఆ తర్వాత బ్యాంకాక్‌లోని చులాలాంగ్‌కార్న్ యూనివర్సిటీ నుంచి థాయ్ స్టడీస్‌లో అనా మొదటి మాస్టర్స్ డిగ్రీ సాధించారు. కాగా, పవన్ దంపతులు సింగపూర్ నుంచి నేడు విజయవాడ రానున్నారు.

- అమరావతి, (ఆంధ్రజ్యోతి)

కమిటీ కుర్రోళ్లు వస్తున్నారు



గ్రామీణ నేపథ్యంలో స్నేహం, ప్రేమ, భావోద్వేగాల కలబోతగా రూపొందిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'. సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, త్రావ్య, విషిక తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. యదు వంశీ దర్శకుడు. నిహారిక కొణిదెల సమర్పణలో పద్మజ కొణిదెల, జయలక్ష్మీ అడపాక నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఆకట్టుకున్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల తేదీని ఖరారు చేసింది. స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9న 'కమిటీ కుర్రోళ్లు' చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు యూనిట్ శనివారం తెలిపింది. ఈ సందర్భంగా నిహారికా కొణిదెల మాట్లాడుతూ 'మా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బేనర్‌పై వస్తున్న తొలి చిత్రమిది. కొత్త ప్రతిభను ప్రోత్సహించాలనే ఆలోచనతో కొత్త నటీనటులతో ఈ సినిమా తీశాం. యువతకు, కుటుంబ ప్రేక్షకులకు ఈ చిత్రం నచ్చుతుంద'న్నారు. దర్శకుడు మాట్లాడుతూ "కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్లను పరిచయం చేస్తున్నాం. స్నేహితులతో సెలబ్రేట్ చేసుకునేలా మా సినిమా ఉంటుంద'ని చెప్పారు.

ఆగస్టు నుంచి ఆరంభం



'టిల్లు స్క్వేర్' చిత్రంతో సూపర్ హిట్ అందుకున్నారు సిద్ధు జొన్నలగడ్డ. ఆయన నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'తెలుసు కదా'. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. డిజైనర్ నీరజ్ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం కాబోతున్నారు. టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రీ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తయ్యాయి. ఆగస్టు 5 నుంచి రెగ్యులర్ షూటింగ్ జరగనుంది. హైదరాబాద్‌లో 30 రోజుల పాటు సాగే ఈ షెడ్యూల్‌లో టాకీ పార్ట్‌తో పాటు పాటలను చిత్రీకరించనున్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: నవీన్ నూలి, డీఓపీ: జ్ఞానశేఖర్ వీ.ఎస్, సంగీతం: థమన్ ఎస్.ఎస్.

కల్కి బృందానికి నోటీసులు



'కల్కి 2898 ఏ.డీ' మేకర్స్‌కు ఊహించని షాక్ తగిలింది. ఈ సినిమాలో నటించిన ప్రభాస్, అమితాబ్ బచ్చన్, ఇతర నటులతో పాటు మేకర్స్‌కు మాజీ కాంగ్రెస్ నాయకుడు, కల్కి ధామ్ పీఠాధిపతి ఆచార్య ప్రసాద్ లీగల్ నోటీసులు పంపారు. "ఈ సినిమా భారతీయ ఇతిహాసాల్లోని విశ్వాసాలను దెబ్బతీసేలా ఉంది. ఇందులో హిందూ పురాణాల్లో ఉన్న విధంగా కాకుండా.. వాటిని వక్రీకరించారు. విష్ణుమూర్తి చివరి అవతారం 'కల్కి'ని పవిత్ర గ్రంధాలను కించపరిచేలా చిత్రీకరించారు. ఇది దేశంలో కోట్లాది సంఖ్యలో ఉన్న భక్తులను అయోమయానికి, గందరగోళానికి గురిచేసేలా ఉంది" అని ఆచార్య ప్రసాద్ ఈ నోటీసులో ఆరోపించారు.

ఆకట్టుకునే చిన్న కథ



నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం '35-చిన్న కథ కాదు'. గౌతమి, భాగ్యరాజ్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. నందకిషోర్ ఈమాని దర్శకత్వం వహిస్తున్నాడు. హీరో రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆగస్టు 15న ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళ, మలయాళ భాషల్లో విడుదలవుతోంది. ఈ చిత్రంలో విశ్వదేవ్ పాత్రను పరిచయం చేస్తూ చిత్రబృందం ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. ప్రసాద్ అనే మధ్యతరగతి తండ్రి పాత్రలో విశ్వదేవ్ నటన ఆకట్టుకుంది. ఇది చిన్న కథ కాదు ప్రేక్షకులను ఆకట్టుకునే కథ అని మేకర్స్ తెలిపారు. వివేక్ సాగర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. సినిమాటోగ్రఫీ: నికేత్ బొమ్మి, ఎడిటర్: టి.సి ప్రసన్న

మహిళలు మెచ్చిన పేకమేడలు



వినోద్ కిషన్, అనూషకృష్ణ జంటగా నటించిన చిత్రం 'పేకమేడలు'. నీలగిరి మామిళ్ల దర్శకత్వంలో రాకేశ్ వర్రే నిర్మించారు. ఇటీవలే విడుదలైన ఈ సినిమా అన్ని చోట్లా హిట్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం శనివారం సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో దర్శకుడు నీలగిరి మామిళ్ల మాట్లాడుతూ "భావోద్వేగంతో నిండిన మంచి సినిమాను తీశారని చూసిన ప్రతీ ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు ఈ సినిమాను విశేషంగా ఆదరిస్తున్నారు" అని అన్నారు. "మంచి కంటెంట్ ఉన్న సినిమా తీస్తే ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని మరోసారి రుజువు చేసిన చిత్రమిది. ఈ సినిమా సక్సెస్ ఇలాంటి మరిన్ని సినిమాలు నిర్మించడానికి ఉత్సాహం ఇచ్చింది" అని నిర్మాత రాకేశ్ వర్రే చెప్పారు. ఈ చిత్రానికి ఎడిటర్: సృజన అడుసుమిల్లి, హంజా అలీ, డీఓపీ: హరిచరణ్.కె, సంగీతం: స్మరణ్‌సాయి.



ఫీల్‌గుడ్ ఎంటర్టైనర్

సదన్ హీరోగా పరిచయమౌతున్న చిత్రం 'ప్రణయ గోదారి'. ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సాయి కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. పి.ఎల్.విఘ్నేశ్ దర్శకత్వంలో పారమళ్ళ లింగయ్య నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా గ్లింప్స్‌ను నిర్మాత రాజ్ కందుకూరి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గ్లింప్స్ చక్కగా ఉంది. చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాను" అని చెప్పారు. "ఫీల్‌గుడ్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంటుంది" అని నిర్మాత పారమళ్ల లింగయ్య అన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: కొడగంటి వీక్షితవేణు, కెమెరా: ఈదర ప్రసాద్, సంగీతం: మార్కండేయ.

తెనాలి వార్తలు



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ శేషన్న

డ్రెయిన్‌లలోని పూడికను తొలగించండి

● మున్సిపల్ కమిషనర్ శేషన్న ● పారిశుధ్య పనుల పరిశీలన

తెనాలి, మారీసుపేట జూలై 20: పట్టణంలోని డ్రెయిన్‌లలోని పూడికను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ శేషన్న అధికారులను ఆదేశించారు. స్థానిక గంగానమ్మపేటలోని 36వ వార్డులో శనివారం డ్రెయిన్‌లలోని సిల్ట్ తొలగింపు కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్ పరిశీలించి, శానిటరీ అధికారులకు, సిబ్బందికి పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పౌరసరఫరల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలతో పట్టణంలోని ప్రధాన డ్రెయిన్‌లలో వ్యర్థాలను, మురుగు కాలువలోని చెత్తను తొలగిస్తున్నామన్నారు. మురుగు కాలువలో చెత్త, ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లు వేయడంతో వ్యర్థాలుపేరుకుపోయాయని, దీంతో వర్షపునీటితో నిండిన కాలువల్లోని వ్యర్థాలు రోడ్ల మీదకు వస్తున్నాయన్నారు. కాలువల్లో చెత్తను వేయకూడదని సూచించారు. ప్రజలు తమ ఇంటి ముందున్న, షాపులు ముందున్న డ్రెయిన్‌లను, రోడ్డులను ఆక్రమించరాదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బ్రహ్మేశ్వరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు, శ్రీనివాసరావు, ప్రసాద్, శానిటరీ సెక్రటరీలు, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ దేవికావాణి, సుధారాణి తదితరులు

సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరం

● పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దేవికావాణి

తెనాలి, మారీసుపేట జూలై 20: విద్యార్థులు సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని మారీసుపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దేవికావాణి అన్నారు. స్థానిక మారీసుపేటలోని నల్లమోతు చెంచురామానాయుడు పురపాలకోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు డయోరియా, డెంగీ వ్యాధులపై డాక్టర్ దేవికావాణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు లేక మూడు విరేచనాలు అయితే వెంటనే సంబంధిత ఆరోగ్య కార్యకర్తలను, ఆస్పత్రిలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని, వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే భుజించాలని విద్యార్థులకు సూచించారు. ఇన్‌చార్జ్ హెల్త్ విజిటర్ విజయకుమారి డయేరియా గురించి విద్యార్థులకు ప్రయోగాత్మకంగా తెలియజేశారు. డెంగు మాసోత్సవంలో భాగంగా కీటక జనిత డెంగు వ్యాధి వ్యాప్తి నివారణ చర్యల గురించి ఆరోగ్య విస్తరణాధికారి బాలచంద్రమౌళి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీవీ సుధారాణి, దాసరి సత్యనారాయణ, అప్పారావు, సచివాలయ హెల్త్ సెక్రటరీ ఎం.వాణి, ఆశా కార్యకర్త కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ జాగ్రత్తలు పాటించాలి

తెనాలి అర్బన్, జూలై 20 : వర్షా కాలంలో విద్యుత్ కారణంగా ప్రమాదాలు జరగకుండా వినియోగదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏడీఈ అశోక్ కుమార్ సూచించారు. భారీ వర్షాలు, గాలుల కారణంగా ఎక్కడైనా లైన్లు తెగిపోతే వాటిని తాకకుండా కంట్రోల్ రూమ్ 94408 17535 లేదా టోల్‌ఫ్రీ 1912కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. తడిసిన స్థంభాలను తాకవద్దని, విద్యుత్ లైన్లు తాకే చెట్లును ముట్టుకోవద్దని, మోటారు స్విచ్‌లను వేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, పార్కులు, స్టేడియంలలో విద్యుత్ స్థంభాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో డిష్ కనెక్షన్‌లను తొలగించాలన్నారు. ఐతానగర్ వినియోగదారులు 9490615523, రామలింగేశ్వరపేట వినియోగదారులు 8331014931, చెంచుపేట ప్రాంత వినియోగదారులు 9490615520, రూరల్‌మండలం కొలకలూరు ప్రాంత వినియోగదారులు 9491043493, అంగలకుదురు ఏరియా 949061 5524 నెంబర్లకు విద్యుత్ సమస్యలు,



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీఐడీ ఎస్పీ సరిత

రక్త దానంతో మరొకరికి ప్రాణ దానం

● సీఐడీ ఎస్పీ కేవీజీ సరిత

చేబ్రోలు, జూలై 20 :రక్త దానం చేయటం ద్వారా మరొక్కరికి ప్రాణదానం చేసే అవకాశం లభిస్తుందని సీఐడీ ఎస్పీ కేవీజీ సరిత అన్నారు. చేబ్రోలు ఆర్‌వీఐటి కళాశాల్లో శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాల విద్యార్థులు రక్తదానం చేసారు. శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఎస్పీ సరిత మాట్లాడుతూ ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి తప్పనిసరిగా రక్తదానం చేయాలన్నారు. రక్తదానం చేయటం ద్వారా శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. అరుదైన రక్త గ్రూపులు ఉన్న వారు రక్తదానం చేయటం ద్వారా ఇతరులకు ప్రాణదానం చేయవచ్చుని సూచించారు. రక్తదానం చేసిన విద్యార్థులకు ధ్రువపత్రా లను అందచేసారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్ సూర్యనారయణ సింగ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్‌వీ కృష్ణయ్య పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్ఐ మండల అధ్యక్షుడిగా జగదీష్

చేబ్రోలు, జూలై20: స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చేబ్రోలు అధ్యక్ష, కార్యదర్శులుగా వి జగదీష్, వీ.సాయి ఎన్నికైయ్యారు. శనివారం చేబ్రోలులో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు సమక్షంలో ఈ ఎన్నిక నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా ఎ అఖిలేష్, సహాయ కార్యదర్శిగా జి అరుణ్, 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ సభ్యులు వై యశ్వంత్, కె అభి, కె పుష్పహాస్, ఏ తిరుమలేష్ పాల్గొన్నారు.

బాలిక హత్యకేసు నిందితుడిని కఠినంగా శిక్షించాలి

తెనాలి రూరల్, జూలై 20: కొత్తరెడ్డిపాలెంలో దళిత మైనర్ బాలిక శైలజను హత్యచేసిన నిందితుడిని వెంటనే అదుపులోకి తీసుకోని చట్టప్రకారం శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఉన్నం ధర్మారావు అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏసీ సతీష్‌కుమార్‌ను కలిసి వారు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాంబాబు పాల్గొన్నారు.

బందరు పోర్టును షూటింగ్‌లకు తీర్చిదిద్దాలి

● మంత్రి రవీంద్రను కోరిన దర్శకుడు దిలీప్‌రాజా

తెనాలి అర్బన్, జూలై 20 : బందరు పోర్టును సినిమా షూటింగ్‌లకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను ఏపీ మావ్యవస్థాపక అధ్యక్షుడు దిలీప్‌రాజా కోరారు. శనివారం సచివాలయంలో మంత్రిని కలిసి సత్కరించారు. రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన కృషి చేయాలని, ఇందుకు తగిన లోకేషన్లు ఎన్నో ఉన్నాయని, వాటిని ఉప యోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. కొండవీడు, హంసలదీవి, కొల్లేరు సరస్సు, భవానీ ద్వీపం, గాంధీగిరి, ఇంద్రకిలాద్రి, మంగినపూడి బీచ్ వంటి లోకేషన్లను తీర్చిదిద్దాలని కోరారు. రాష్ట్రానికి చెందిన నిర్మాతలు, దర్శకులు, నటులను కలిసి రాష్ట్రంలో కూడా పరిశ్రమ అభివృద్ధి చెంది ఆదాయం లభించేలా చూడాలని చెప్పారు. మిలటరీ ప్రసాద్ తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.



మంత్రి కొల్లు రవీంద్రను పుష్పగుచ్ఛంతో సత్కరిస్తున్న దిలీప్‌రాజా



వర్షాలకు నీట మునిగిన పొలాలు



నీట మునిగిన పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

త్వరలో కాలువల్లో పూడిక తీయిస్తా..

● గత ప్రభుత్వం పట్టించుకోక పోవడంతోనే నేడు ఈ దుస్థితి

● ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

● వర్షాలకు నీట మునిగిన పొలాల పరిశీలన



కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

పెదకాకాని, జూలై 20: పంట కాలువల్లో పేరుకుపోయిన పూడికను త్వరలోనే తొలగింపచేస్తామని పొన్నూరు నియోజకవర్గ శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తెలిపారు. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉప్పలపాడు, వెంకట కృష్ణాపురం గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి. ఎమ్మెల్యే నరేంద్రకుమార్ శనివారం ప్రభుత్వ అధికారులతో కలిసి నీట మునిగిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క సందర్భంలోనూ పంట కాలువల్లో పూర్తిగా పూడిక తొలగించక పోవడంతోనే నేడు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. అప్పుడు పంట కాలువల పూడికల పనులు చేజిక్కించుకున్న వైసీపీ నేతలు నామమాత్రంగా పూడిక తీసి బిల్లులు దండుకున్నారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో ఇదే పరిస్థితి నెలకొంది. వైసీపీ నాయకులు పూడిక పనులు పూర్తిస్థాయిలో చేయకపోవడంతో గతేడాది వర్షాల సమయంలో చేతికి వచ్చిన పంటలు నీటి మునిగి రైతుల నష్టపోయినట్లు ఆయన గుర్తు చేశారు. త్వరలో పంట కాలువల పూడికలు తీసి రైతుల నష్టపోకుండా చూస్తామని, నష్టపోయిన ప్రతి రైతుకు సబ్సిడీ ద్వారా విత్తనాలను అందేటట్లు కృషి చేస్తానన్నారు.

కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఉప్పలపాడు ఎంపీటీసీ మోపర్తి శ్రీనివాస రావు, ఉప సర్పంచి బోసి బాబు, సర్పంచ్ వెంకటేశ్వరరావు, సర్పంచ్ శ్రీనివాసరావు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలు నమ్మటం లేదనే ఢిల్లీకి జగన్..

● వ్యక్తిగత కక్షతో జరిగిన హత్యకు రాజకీయరంగు పులిమారు

● నీ ఐదేళ్ల పాలనలో జరిగిన అకృత్యాలు అన్నీ ఇన్నీకావు

● మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి రూరల్, జూలై 20: వినుకొండలో ఇరువురు స్నేహితుల మధ్య వచ్చిన ఘర్షణ హత్యకు దారితీస్తే దానిని మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి టీడీపీ వారే చేయించారంటూ రాజకీయ హత్యగా అభివర్ణిస్తూ మాట్లాడుతుంటే దానిని ఆంధ్ర ప్రజలు నమ్మడంలేదని ఢిల్లీలో నిరసన చేస్తాననడం ఆయన అవివేకానికి నిదర్శనమని మాజీ మంత్రి, తెనాలి నియోజవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వినుకొండ పర్యటనలో టీడీపీపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆలపాటి రాజేంద్రప్రసాద్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఎక్కడా శాంతి భద్రతలు అదుపులో ఉన్న దాఖలాలు లేవన్నారు. అలాంటిది ప్రభుత్వం ఏర్పడిన నలభై రోజుల కాలంలోనే ఏదో ఘోరం జరిగిపోయిందంటూ ఢిల్లీకి పరుగులు పెడుతుండటం హాస్యాస్పదమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గంజాయి, విచ్చలవిడిగా మద్యం, మహిళలపై వేధింపులు, బాలికలపై అఘాయిత్యాలు, దళితులపై దాడులు, ప్రతి పక్షాలపై అక్రమ కేసులు, ఇదేం పాలనని ప్రశ్నిస్తే శవాలు డోర్‌డెలివరీలు, ఇంకా ఎన్నో అరాచకాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చింది నీవు కాదా అని జగన్‌ను ప్రశ్నించారు. 9 సార్లు వర్షాల కారణంగా రైతులు పంటలు నష్టపోయి దీన స్థితిలో ఉంటే కనీసం పరామర్శించింది కూడా లేదన్నారు. వినుకొండలో వైసీపీ సానుభూతి పరుడి హత్య బాధాకరమన్నారు. టీడీపీనే ఆ హత్య చేయించిందని జగన్ మాట్లాడటం సరైంది కాదన్నారు. అధికారంలో ఉండగా తాడేపల్లి ప్యాలెస్ వదిలి రాని జగన్, ఈ హత్య ఘటనను అధికార పార్టీపై రుద్ది శవ రాజకీయాలతో సానుభూతి పొందేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. వినుకొండలో జరిగిన హత్యకు టీడీపీకి సంబంధం ఉందని జగన్ మాట్లాడుతున్న తీరు ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. ఆయన అధికారంలో ఉండగా జరిగిన హత్యలు, దాడులు, చిన్నపిల్లలపై వేధింపులు వంటివి గుర్తుచేసుకుని ముక్కున వేలేసుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. జగన్ ఆత్మపరిశీలన చేసుకుని ప్రవర్తించాలని ఆలపాటి హితవు పలికారు. సమావేశంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

22న రావినూతల శత జయంతి

తెనాలి, మారీసుపేట జూలై 20: మండల పరిధిలోని అంగలకుదురు గ్రామంలో ఈ నెల 22న ఉపాధ్యాయుడు రావినూతల సాంబశివరావు శతజయంతి కార్యక్రమాన్ని జడ్పీహెచ్ స్కూల్లో నిర్వహిస్తున్నట్లు రావినూతల ఫౌండేషన్ నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్పర్సన్ జిల్లా ప్రజా పరిషత్, గుంటూరు కత్తెర హెనీ క్రిస్టీన, మాజీ జడ్పీటీసీ సభ్యుడు శాఖమూరి నారాయణ ప్రసాద్, ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, ప్రధానోపాధ్యాయురాలు అనూరాధ, పట్టణ రంగస్థల కళాకారుల సంఘాధ్యక్షుడు అబ్బరాజు తిమ్మరాజు పాల్గొంటారని తెలిపారు. విశిష్ట పురస్కారాలను స్వరలయ వ్యవసాపకులు లక్కరాజు సాయి, చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ మధుబాబు, గణేష్ యూత్ కన్వీనర్, టీడీపీ సీనియర్ నాయకుడు వీరవల్లి మురళి, నటుడు వేమూరి విజయభాస్కర్, శ్రీనివాస్‌లకు విశిష్ట పురస్కారాను అందజేయనున్నామని తెలియజేశారు. ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తామని, ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక ఉపకార వేతనాలను అందిస్తామని రావినూతల ఫౌండేషన్ వారు ఒక ప్రకటనలో తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

హుండీ ఆదాయం రూ. 94 వేలు

పొన్నూరుటౌన్, జూలై20: తోటమ్మతల్లి దేవస్థానానికి హుండీల ద్వారా రూ.94,451 ఆదాయం సమకూరినట్లు ఆలయ మేనేజర్ ఆర్. నాగమల్లేశ్వరరావు తెలిపారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వీ. శ్యామల పర్యవేక్షణలో శనివారం ఆలయంలో హుండీల లెక్కింపు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఓఆర్‌ఆర్ పరిధిని గతం మాదిరే ఉంచాలి

● కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ సాంబశివుడు

తెనాలి అర్బన్, జూలై 20 : వైసీపీ ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలను సరి చేయాలని, ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్‌ఆర్) పరిధిని గతంలో లాగానే ఉంచాలని నియోజకవర్గ కాంగ్రెస్ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు కోరారు. మారీసుపేటలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, రాష్ట్ర విభజన జరిగిన వెంటనే అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఓఆర్‌ఆర్‌ను ప్రకటించిందని, కానీ ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసేందుకు పలు అస్తవ్యస్త విధానాలను అవలంబించిందన్నారు. వాటిలో భాగంగానే తెనాలి ప్రాంతం గుండా వెళ్లే రింగు రోడ్డు పరిధిని తగ్గించిందని, ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం తెనాలి ప్రాంత అభివృద్ధిని కూడా కాంక్షించి రూపొందించిన రింగురోడ్డును నిర్మించాలని కోరారు. విభజన చట్టంలో పేర్కొన్న ప్రతి అంశాన్ని కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వం సాధించేందుకు అవసరమైన కృషి చేయాలన్నారు. సీపీఐ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, పొన్నూరు శశిధర్, శివన్నారాయణ, శంకరరావు, అయ్యప్ప, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పొన్నూరుకు కేంద్ర మంత్రి పెమ్మసాని

పొన్నూరుటౌన్, జూలై20: పొన్నూరు మండలం మామిళ్లపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పర్యటించనునట్లు టీడీపీ నేతలు శనివారం తెలిపారు. మామిళ్లపల్లి, దండమూడి, కట్టెంపూడి గ్రామాల్లో కలిపే రహదారి నిర్మాణానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం కట్టెంపూడి అడ్డరోడ్డు వద్ద జరిగే బహిరంగ సభకు నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన, బిజేపి నాయకులు కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేసారు.



చిన్నారులకు టీకాలు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

పిల్లలందరికి టీకాలు తప్పనిసరి

కొల్లిపర, జూలై 20 : పిల్లలందరికి తప్పని సరిగా వ్యాధినిరోధక టీకాలను వేయించాలని మండల వైద్యాధికారి వేముల ప్రియాంక అన్నారు. శనివారం మండల పరిధిలోని చివలూరు, అత్తోట, సిరిపురం, తూములూరు తదితర గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకు టీకాలు వేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుంచి టీకాలు వేయించాలని, అప్పుడే ప్రాణాంతకమైన వ్యాదుల నుంచి రక్షణ పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి తుమ్మల నాగరాజు, పీహెచ్ఎన్ సుమతి, హెల్త్‌విజిటర్ కొండమ్మ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు బీటీఏ కార్యకర్తల సమావేశం

తెనాలి క్రైం, జూలై20: బహుజన టీచర్స్ అసోసియేషన్ గుంటూరు ఉమ్మడిజిల్లా నాయకులు, కార్యకర్తల సమావేశం ఆదివారం ఉదయం స్థానిక ఎన్జీవో హోమ్‌లో జరుగుతుందని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శులు గురిందపల్లి వేమయ్య, బట్టు వెంకయ్య శనివారం తెలిపారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాల నుండి రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో నేటి విద్యా రంగ సమస్యలపై చర్చ జరుగుతుందని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ప్లంబర్లు వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలి

● అరుణజ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ శేషకుమార్

తెనాలి, మారీసుపేటజూలై 20: కాలనుగుణంగా వస్తున్న మార్పులను గమనిస్తూ, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ప్లంబర్లు తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అరుణజ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ అధినేత కొత్త శేషకుమార్ అన్నారు. స్థానిక సుల్తానాబాదు ఇండస్ట్రీయల్ ఎస్టేట్ కుమార్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆవరణలో శుక్రవారం రాత్రి అరుణజ్యోతి డిస్ట్రిబ్యూటర్స్, స్పర్శ్ పెరల్ కంపెనీ వారు సంయుక్తంగా మెగా ప్లంబర్ మీట్‌ను నిర్వహించారు. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలలో పనిచేస్తున్న ప్లంబర్స్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. స్పర్శ్‌పెరల్ సేల్స్‌మేనేజర్ సాయిస్వరూప్ ఆధ్వర్యంలోనిర్వహించిన సమావేశంలో శేషకుమార్ మాట్లా డుతూ ప్లంబర్‌లు పోటీ ప్రపంచంలో తమ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలనికోరారు. నూతన టెక్నిక్స్‌ను అవగాహన చేసుకోవాలనిఅన్నారు. సాయి స్వరూప్ పలువురు ప్లంబర్లు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం అరుణజ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ అధినేత శేషుకుమార్ 60మంది ప్లంబర్లకు బహుమతులను ప్రదానంచేశారు. కార్యక్రమంలో కుమార్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ సిబ్బంది పాల్గొన్నారు.



బహుమతులు అందుకున్న ప్లంబర్స్‌తో శేషకుమార్, సాయి స్వరూప్



పంట పొలాల పరిశీలనలో శాస్త్రవేత్తలు, అధికారులు రైతులు

పొలాల్లో నీటిని బయటకు పంపండి

● రైతులకు లాం సీనియర్ శాస్త్రవేత్త వెంకటరాములు సూచన

తెనాలి రూరల్, జూలై 20: వెద పద్ధతిలో సాగు చేస్తున్న రైతులు పంట పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని బయటకు పంపాలని ఏరువాక కేంద్రం లాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.నగష్, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటరాములు అన్నారు. శనివారం మండలంలోని చినరావూరు, ఐతానగర్, మల్లెపాడు గ్రామాల్లో వెద పద్ధతిలో వరి సాగు చేపట్టి నీటమునిగిన పంట పొలాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ నగేష్, డాక్టర్ వెంకట రాములు మాట్లాడుతూ వెదవరి విత్తుకొని మొలకలు రాని పొలాల్లో నీటిని బయటకు పంపించినట్లయితే మొలకలు రావటానికి అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే విత్తి 10 నుంచి 30 రోజులు లోపు పొలాల్లో నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత ఎకరానికి ఒక బస్తా డీఏపీ, 25కిలోల యూరియా, 20కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ఎరువులను వేయాలన్నారు. విత్తనం విత్తి 15 నుంచి 20 రోజులైన పొలాల్లో 100 మి.లీ బిస్‌పైరిబ్లాక్ సోడియం, 330మి.లీ ఫినాక్సప్రాప్ ఇథైల్ మందును 200లీటర్ల నీటికి కలిపి ఒక ఎకరా పొలంలో కలుపు నివారణకు పిచికారి చేసుకోవాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న పొలాల్లో మరీ ముఖ్యంగా రెండో పంట వేసుకోదగిన పొలాల్లో రైతులు స్వల్ప, మధ్యకాలిక రకాలైన జేజీమల్ 1798 (125రోజులుపంటకాలం) ఎంటీయూ 1224(135రోజులు)జేజీమల్ 384 (135 రోజులు) వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెనాలి మండల వ్యవసాయాధికారి జీ.ప్రేమసాగర్, వ్యవసాయ సహాయకులు నీలవేణి, దీప్తి, వీఏఏ హోగ్లా ఎంజెల్, ఏఈవో మోహన్ పాల్గొన్నారు.

దెబ్బతిన్న పొలాలకు పరిహారం ఇప్పించండి

● సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

తెనాలి రూరల్, జూలై 20: వెద పద్ధతిలో వరి విత్తనాలు నాటిన పొలాలు వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీటమునిగి నష్టం వాటిల్లటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం వారికి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సీపీఎం జిల్లాకార్యదర్శి పాశం రామారావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండలంలోని తేలప్రోలు, అత్తోట రోడ్డులోని నీట మునిగిన పొలాలను రైతు సంఘం జిల్లా ఉపాధ్యకులు ములకాశివసాంబిరెడ్డి, రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంటలకు సాగునీరు అందించే కాల్వల్లో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించకపోవడంతోనే నీరు బయటకి వెళ్లేదారి లేక పంటలకు నష్టం జరిగిందని ఆరోపించారు. ఎకరాకు రూ.10 వేలు పెట్టి వెద పద్ధతిలో వరి సాగుచేపట్టగా ఆమొత్తానికి నష్టంవాటిల్లిందన్నారు. ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ తెనాలి ఏరియా కమిటీ కార్యదర్శి కొల్లిపర బాబుప్రసాద్, సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్‌వలి పలువురు రైతులు పాల్గొన్నారు.

అదనపు చార్జీల తొలగింపునకు ప్రభుత్వం హామీ

● విద్యుత్ వినియోగదారులతో ఈఈ చిరంజీవి

తెనాలి అర్బన్, జూలై 20 : చెంచుపేటలోని ట్రాన్స్ కో డివిజన్ కార్యాలయంలో శనివారం డివిజనల్ విద్యుత్ వినియోదారుల సమావేశం నిర్వహించారు. ఈఈ చిరంజీవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. ప్రభుత్వం విద్యుత్ బిల్లులోవస్తున్న అదనపు చార్జీలను తొలగిస్తామని హామీ ఇచ్చిందని, దానిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని కోరగా ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే అమలు చేస్తామన్నారు. పలు చోట్ల చెట్ల కొమ్మలు కారణంగా విద్యుత్ తీగలు తెగడం, సరఫరాలో అంతరాయం కలగడం వంటి సమస్యలు తరచూ సంభవిస్తున్నాయని వినియోగదారులు చెప్పారు. ఎప్పటికప్పుడు వాటిని సర్వే చేసి గుర్తిస్తున్నామని ప్రతి రెండవ శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని బదులిచ్చారు. సుల్తానాబాద్ వద్ద పొలాల్లో ఒరిగిపోయిన విద్యుత్ స్థంభాలను సరి చేయాలని కోరారు. పెదరావూరులో విద్యుత్ స్తంభం సమస్యను స్థానికులు అధికారుల దృష్టికి తెచ్చారు. ట్రాన్స్‌ఫార్మర్ల లోడు, లో వోల్టేజ్ సమస్యలు కూడా పరిష్కరించాలని వినియోగదారులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఏడీఈ అశోక్‌కుమార్, ఏఈలు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి ఉత్సవాలు ప్రారంభం

తెనాలి అర్బన్, జూలై 20 : మారీసుపేటలోని కోదండ రామాలయంలో గురుపౌర్ణమి ఉత్సవాలు ప్రారంభించారు. ఈ నెల 21న ఆదివారం జరగనున్న గురుపౌర్ణమి పురస్కరించుకుని రెండు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం ఆంజనేయస్వామికి నాగవల్లి దళార్చన చేశారు. సీతారామచంద్రమూర్తులకు అభిషేకాలు నిర్వహించారు. ధర్మకర్త లంకా శివనందకుమార్,నారాయణస్వామి, ఆంజనేయ ప్రసాద్, సుబ్రహ్మణ్యశర్మ పాల్గొన్నారు.



స్వామి వారికి నాగవల్లి దళార్చన

టీడీపీ సీనియర్ నేత మృతికి ఎమ్మెల్యే నివాళి

పొన్నూరుటౌన్, జూలై 20: టీడీపీ సీనియర్ నాయకుడు ములుకుదురు గ్రామినికి చెందిన గిరిజవోలు రాజేంద్ర ప్రసాద్ మృతి చెందగా, సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ శనివారం ములుకుదురులో రాజేంద్రప్రసాద్ స్వగృహానికి వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. రాజంద్ర ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అలాగే పట్టణంలోని 7వ వార్డు డీవీసీ కాలనీకి చెందిన టీడీపీ నాయకుడు, ఎమ్మార్పీఎస్ కార్యకర్త నాగిపోగు కోటేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందారు కోటేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి నరేంద్ర కుమార్ నివాళులు అర్పించారు కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. 14వ వార్డుకి చెందిన మూకిరి బాలు అనే యువకుడు మృతి చెందిన సమాచారం తెలుసుకుని బాలు కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. మృతులకు ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, నిడుబ్రోలు టీడీపీ అధ్యక్షుడు జాగర్లమూడి సుధీర్ తదితరులు నివాళ్లు అర్పించారు.

క్వారీ గుంతలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

చేబ్రోలు, జూలై20: మండల పరిధిలోని వేజండ్ల క్వారీ గుంతలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని శనివారం చేబ్రోలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. క్వారీ గుంత వద్ద వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. క్వారీ గుంతలో లభ్యమైన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేబ్రోలు పోలీసులు శ గుంటూరు తరలించారు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు.